విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 127 | volume: 1, Issue:127 | శుక్రవారం 05 డిసెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## రూ.260.45 కోట్ల అభివృద్ధి పనులకు
# ముఖ్యమంత్రి శంకుస్థాపన



–పట్టణ మౌలిక వసతులు, విద్య, మహిళా సాధికారత, భద్రతా వ్యవస్థకు ప్రాధాన్యం...
–ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ప్రారంభోత్సవాలు...
–ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధుల సమక్షంలో కార్యక్రమం...


**ఆదిలాబాద్, 04 డిసెంబర్** ప్రజా పాలన –ప్రజా విజయోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా ఆదిలాబాద్ పట్టణంలో రూ.260.45 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సహా ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పట్టణంలోని 49 వార్డుల సమగ్రాభివృద్ధికి రూ.18.70 కోట్లు కేటాయించబడినట్లు ప్రభుత్వం ప్రకటించింది. రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలకు ఈ నిధులు వినియోగించనున్నారు.మహిళా సాధికారతలో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద రూ.1.75 కోట్లతో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంక్ ఏర్పాటుకు శంకుస్థాపన జరిగింది. అదనంగా రూ.19.69 కోట్లతో 160 సంఘాలకు రుణాల మంజూరు చేపట్టనున్నారు. విద్యా రంగంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపట్టనున్నారు. ఆధునిక బోధన, సౌకర్యాలు, వసతి వంటి అంశాలతో కూడిన ఈ స్కూల్ పట్టణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించనుంది. అలాగే మహాలక్ష్మివాడ, విద్యానగర్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో రూ.2 కోట్లతో అదనపు గదులు, ఆధునికీకరణ చేయనున్నారు. పట్టణ శాంతి భద్రతను దృష్టిలో ఉంచుకుని రూ.11.93 కోట్లతో 18 పోలీస్ క్వార్టర్స్, రూ.2.6 కోట్లతో 3 ఇంటెలిజెన్స్ క్వార్టర్స్, రూ.2 కోట్లతో భరోసా కేంద్రం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పోలీస్ సిబ్బంది సంక్షేమం, భద్రతా వ్యవస్థ బలోపేతానికి ఈ సదుపాయాలు దోహదపడనున్నాయి. పట్టణ పరిశ్రమల అభివృద్ధి, ప్రజల జీవన విధానంలో కీలకం అయిన విద్యుత్ సరఫరాను మెరుగుపరిచేందుకు రూ.231.24 లక్షలతో కొత్త 33/11 సబ్‌స్టేషన్ నిర్మాణం చేపట్టనున్నారు. ఇది నిరంతర విద్యుత్ సరఫరా, పరిశ్రమలకు శక్తి భద్రత కల్పించడమే లక్ష్యంగా ఉందని అధికారులు తెలిపారు. ఆదిలాబాద్ అభివృద్ధికి పునాది వేస్తున్న ఈ ప్రాజెక్టులు పట్టణ మౌలిక వసతులను బలోపేతం చేసి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచనున్నాయని ప్రభుత్వం భావిస్తోంది.

## హైదరాబాద్‌ను ప్రపంచ క్వాంటమ్ కేంద్రంగా మార్చే దిశగా తొలి అడుగు



**హైదరాబాద్, 04 డిసెంబర్:** తెలంగాణ ప్రభుత్వం భవిష్యత్ సాంకేతిక రంగంలో ప్రాధాన్యత సంతరించుకొనే క్వాంటమ్ సాంకేతికత అభివృద్ధికి బలమైన పునాది వేసింది. హైదరాబాద్‌లోని ఐఐఐటీ క్యాంపస్‌లో నేడు "క్వాంటమ్ రోడ్‌మ్యాప్"తో పాటు "తెలంగాణ క్వాంటమ్ వ్యూహం"ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, కేంద్ర కార్యదర్శి స్థాయి అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతున్న క్వాంటమ్ టెక్నాలజీలో తెలంగాణ ముందంజ వేయాలని ప్రభుత్వం సంకల్పించిందని భట్టి విక్రమార్క అన్నారు. పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల అనుసంధానం మరియు స్టార్టప్ పర్యావరణం పటిష్టం చేయడం ఈ వ్యూహం ప్రధాన లక్ష్యమని తెలిపారు. యువ శాస్త్రవేత్తలు, విద్యార్థులు, పరిశ్రమలు భాగస్వామ్యం సాధిస్తే తెలంగాణ ఆవిష్కరణ ఆధారిత రాష్ట్రంగా ఎదుగుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్ ఇప్పటికే సమాచార సాంకేతికత, జీవ విజ్ఞానం, ఔషధ రంగాల్లో దేశానికి మార్గదర్శకంగా ఉన్నదని, అదే స్థాయిలో క్వాంటమ్ రంగాన్ని అభివృద్ధి చేస్తే ప్రపంచ దృష్టిని ఆకర్షించగలమని ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్‌లో వేలాది ఉద్యోగాలు, కొత్త పరిశ్రమలు ఏర్పడే అవకాశం ఉందని, ప్రభుత్వం దీనికి అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ వ్యూహం "తెలంగాణ రైజింగ్ 2047" దృక్పథానికి అనుగుణంగా రూపొందించబడిందని అధికార వర్గాలు వెల్లడించాయి. రాష్ట్రాన్ని ఆర్థికంగా బలపరచే విధంగా సాంకేతిక రంగాన్ని విస్తరించడం, శాస్త్రీయ పరిశోధనకు ప్రోత్సాహం అందించడం, యువ ప్రతిభలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడం ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. సాంకేతిక రంగంలో ప్రపంచ పోటీలో తెలంగాణ ప్రత్యేక స్థానం సంపాదించడంలో ఈ నిర్ణయం కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## భారత్‌కు చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్



**న్యూ ఢిల్లీ, 04 డిసెంబర్ :** భారత్–రష్యా సంబంధాల్లో కీలక మలుపుగా భావిస్తున్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమీర్ పుతిన్ రెండు రోజుల పర్యటన కోసం నేడు ఢిల్లీకి చేరుకున్నారు. పాలం ఎయిర్‌పోర్ట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా స్వాగతం పలకడం, ఆత్మీయ ఆలింగనం పంచుకోవడం ఈ పర్యటన ప్రాముఖ్యతను ప్రతిబింబించింది. విమానాశ్రయంలో కళాకారుల సాంప్రదాయ నృత్యాలతో పుతిన్‌కు ఘన స్వాగతం పలికారు. భారత్%–%రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పుతిన్ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఇరుదేశాల మధ్య అణు విద్యుత్, ఇంధనం, పరిశ్రమలు, సంస్కృతి, వ్యవసాయం వంటి రంగాల్లో కీలక ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. పుతిన్ గౌరవార్థం ప్రధాని మోదీ గురువారం రాత్రి విందు ఏర్పాటు చేయనున్నారు. శుక్రవారం ఉదయం రాష్ట్రపతి భవన్‌లో అధికారిక స్వాగతం అనంతరం ద్వైపాక్షిక చర్చలు జరగనున్నాయి. అధికార వర్గాల సమాచారం ప్రకారం, భారత్%–%రష్యా ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేయడం ఈ పర్యటన ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. దాదాపు ఒక దశాబ్దం తరువాత, రష్యా%–%ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత పుతిన్ భారత్‌కు రావడం ఇదే మొదటిసారి. ఈ నేపథ్యంతో భద్రతా అంశాలు, ప్రపంచ రాజకీయ పరిస్థితులపై కూడా ఇరు దేశ నేతలు చర్చించే అవకాశముంది భారత్%–%రష్యా ద్వైపాక్షిక వాణిజ్యంలో ఉన్న సమతుల్యత లోటును తగ్గించేందుకు భారత్ ప్రయత్నాలు చేపట్టింది. ఔషధాలు, ఆటోమొబైల్స్, వ్యవసాయ ఉత్పత్తులు, సముద్ర ఉత్పత్తులు వంటి రంగాల్లో రష్యాకు భారత ఎగుమతులు పెంచే దిశగా చర్యలు తీసుకునే అవకాశం ఉన్నది. దీంతో భారత ఉత్పత్తులకు భారీ మార్కెట్ లభించడమే కాకుండా, దేశీయ పరిశ్రమలు, రైతులకు లాభదాయక పరిస్థితులు సృష్టించబడతాయి.రష్యా అధ్యక్షుడితో పాటు పలు వ్యాపార ప్రతినిధులు కూడా వచ్చారు. షిప్పింగ్, ఆరోగ్య పరిరక్షణ, ఎరువులు, టెక్నాలజీ, రవాణా రంగాల్లో ఒప్పందాలు, అవగాహన పత్రాలు కుదిరే అవకాశాలు ఉన్నాయి. అదనంగా ఇరు దేశాల మధ్య సాంస్కృతిక మార్పిడి, శాస్త్రీయ పరిశోధన, నైపుణ్య అభివృద్ధి రంగాల్లో కొత్త భాగస్వామ్యాలు ఏర్పడతాయని అధికార వర్గాలు భావిస్తున్నాయి. ఈ పర్యటనతో భారత్‌రష్యా సంబంధాలు రాజకీయ, ఆర్థిక, వ్యూహాత్మక రంగాల్లో మరింత బలపడతాయని, ఇరు దేశాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

## ప్రజా విజయోత్సవ సభ ఏర్పాట్ల పర్యవేక్షణ



**దేవరకొండ, 04 డిసెంబర్** దేవరకొండలో డిసెంబర్ 6న జరగనున్న "ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల" బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. సభ ప్రాంగణం, హెలిప్యాడ్ నిర్మాణం, తాత్కాలిక వేదికలు, సదుపాయాల ఏర్పాట్ల పురోగతిని పరిశీలిస్తూ, సమావేశానికి భారీగా ప్రజలు హాజరవుతారని అంచనా నేపథ్యంలో అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేశారు. ప్రజలకు అసౌకర్యం లేకుండా కుర్చీలు, త్రాగునీరు, వైద్య సదుపాయాలు, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలు సమగ్రంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. సభ డయాస్ సహా అన్ని తాత్కాలిక నిర్మాణాలు నాణ్యతతో, భద్రతా ప్రమాణాలతో ఏర్పాటు చేయాలని సూచించారు. పర్యవేక్షణ సమయంలో అధికారులు, ఇంజినీరింగ్ విభాగం, పోలీసులు, స్థానిక ప్రతినిధులతో సమన్వయం సాగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ప్రాంతీయ అభివృద్ధికి కీలకమని మంత్రి పేర్కొన్నారు. "ఈ సభ విజయవంతం కావడానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలి. ప్రజల్లో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై విశ్వాసాన్ని పెంపొందించాలి" అని ఆయన అన్నారు. సభ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపనలు జరగనున్నట్లు ఆయన వెల్లడించారు. దేవరకొండలో జరుగుతున్న ఈ సభ ప్రభుత్వ ప్రజా పాలనకు ప్రతీకగా నిలిచే అవకాశముందని, కార్యాచరణలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. సభ అనంతరం అభివృద్ధి ప్రాజెక్టుల అమలుకు వేగం రావాలని, జిల్లాకు ప్రయోజనం కలుగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## భారత్ భద్రతా వ్యవస్థకు కొత్త సవాల్?



**న్యూ ఢిల్లీ, 04 డిసెంబర్:** భారత్–చైనా సరిహద్దులో ఒక స్పై రోబో కనిపించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఎల్‌ఏసీ సమీపంలోని ఎత్తైన ప్రాంతంలో కనిపించిన ఆ రోబో చైనాకు చెందినదిగా భావిస్తున్నారు. ఇది చైనా భద్రతా వ్యవస్థ నిఘా కోసం ప్రత్యేకంగా మోహరించిందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. యుద్ధాలు ఎప్పుడూ సైనికులు, ఆయుధాలు, క్షిపణులతో జరగేవి. కానీ ప్రస్తుతం డ్రోన్లు, రోబోట్లు, ఆటోనమస్ వ్యవస్థలు ఆధారంగా యుద్ధాలు సాగుతున్నాయి. భవిష్యత్తులో "మనుషులు వర్సెస్ రోబోలు" యుద్ధాలు జరిగే అవకాశం ఉందన్న సంకేతాలు ఈ ఘటనతో మరింత బలం పొందుతున్నాయి. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలో హ్యూమనాయిడ్ ఆకారంలో ఉన్న రోబో ఎత్తైన ప్రాంతంలో నిలబడి ఉన్నట్లు కనిపిస్తోంది. దీనిని సరిహద్దుల్లో నిఘా పనుల కోసం స్పై రోబోగా చైనా ఉపయోగిస్తోందని కొంతమంది చెబుతున్నారు. రోబో చలనాలు, కెమెరా వ్యవస్థలు, సెన్సార్లు భద్రతా దళాల కదలికలను ట్రాక్ చేయవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ రోబో కూడా అదే వ్యూహంలో భాగమై ఉండవచ్చని నిపుణుల అభిప్రాయం. ఇప్పటికే చైనా సైన్యం టెక్నాలజీ ఆధారిత యుద్ధ సామర్థ్యాన్ని విస్తృతం చేయడానికి భారీగా పెట్టుబడులు పెట్టింది. దాని ప్రభావం సరిహద్దుల్లో స్పష్టంగా కనిపిస్తున్నట్లు ఈ వీడియోలు సూచిస్తున్నాయి. ఈ రోబోకు సంబంధించిన అధికారిక సమాచారం బయటకు రానప్పటికీ, దాని విజువల్స్ భారత భద్రతా వ్యవస్థలో రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రతా వ్యూహాల అవసరాన్ని గుర్తు చేస్తున్నాయి.

## పిల్లలకు మొబైల్ ఇస్తున్న తల్లిదండ్రులు జాగ్రత్త




**హైదరాబాద్, 04 డిసెంబర్** మొబైల్ వాడకం పెరిగిన నేపథ్యంలో పిల్లలు ఆన్‌లైన్ గేమ్స్, యాప్‌ల ద్వారా ఆర్థిక, మానసిక ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు పెరిగాయని తెలంగాణ పోలీస్ హెచ్చరించింది. తల్లిదండ్రులు పిల్లలకు మొబైల్ ఇస్తున్నప్పుడు, ముఖ్యంగా ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతున్నప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ, ఒక అవగాహన పోస్టర్ విడుదల చేసింది. పిల్లలకు క్రెడిట్ కార్డ్ లేదా బ్యాంక్ వివరాలు చెప్పొద్దని పోలీస్ స్పష్టంగా పేర్కొంది. యూజర్ పిన్ నంబర్లు, అకౌంట్ పాస్‌వర్డ్‌లు, ఓటీపీ వివరాలు వెల్లడిస్తే సైబర్ మోసాల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించింది. పిల్లలు ఉపయోగిస్తున్న యాప్‌లు, గేమ్స్‌పై తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించింది. మొబైల్ ద్వారా వచ్చే మోసపూరిత లింకులు, ఆకర్షణీయ ఆఫర్లు పిల్లలను పెద్ద ప్రమాదాల్లోకి నెడుతాయని, అవగాహన కల్పించడం తల్లిదండ్రుల బాధ్యత అని పేర్కొన్నారు. సైబర్ మోసాల నుండి రక్షించుకోవడానికి పిల్లలకు సైబర్ సేఫ్టీ పాఠాలు బోధించాలి, ప్రమాదాలను వివరించాలి అని సూచించారు. అదనంగా, తల్లిదండ్రులు సోషల్ మీడియా, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల వినియోగంపై పరిమితులు, నియంత్రణలు అమలు చేయాలని సూచించారు. టెక్నాలజీ అవసరమే అయినా, పిల్లల భద్రత, ఆర్థిక రక్షణకై జాగ్రత్తలు తప్పనిసరి అని పోలీసులు స్పష్టం చేశారు. సైబర్ నేరాలపై ఎప్పుడైనా సహాయం కోసం రాష్ట్ర సైబర్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

# అల్వాల్‌లో చింతాల మనిక్య రెడ్డి జన్మదిన వేడుకలు



**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా,డిసెంబర్ 4 మన వార్త** :చింతాల మనిక్య రెడ్డి జన్మదినాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మల్కాజ్‌గిరి సంచలన పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కాంటోన్మెంట్ వైస్ ప్రెసిడెంట్ సదా కేశవ్ రెడ్డి, నామినేటెడ్ మెంబర్ భానుకా మల్లికార్జున్, గిరివర్ధన్ రెడ్డి, ప్రసన్న, మాలికా రావు, తుర్కా నర్సింహ, రాజి రెడ్డి, శేఖర్ యాదవ్, శ్రీనివాస్ వర్మ, కార్తిక్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, మురళి, సంజయ్, అనిల్ కుమార్,ఉదయ్ ప్రకాష్, వినయ్ శంకర్, సుజాత,మైపాల్ రెడ్డి, శ్రీనివాస్,వంశి,సూర్య డాండే,హనుమంత్ రెడ్డి, లక్ష్మీ నారాయణ రెడ్డి, భూపాల్ రెడ్డి,అనిల్ తదితరులు పాల్గొన్నారు.కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజలు విశాల సంఖ్యలో హాజరై వేడుకను విజయవంతం చేశారు.జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమాలు, శుభాకాంక్షల కార్యక్రమాలు నిర్వహించగా, ప్రజల పాల్గొనడం వేడుకలకు విశేష ఆకర్షణగా నిలిచింది.


## మాల ధరిస్తే స్కూల్‌లోకి నో ఎంట్రీ! ప్రిన్సిపాల్ వ్యాఖ్యలతో ఉద్రిక్తత, బిజెపి,భక్తుల ధర్నా



**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, డిసెంబర్ 4 మన వార్త** :భారతీయ జనతా పార్టీ 135 డివిజన్ కమిటీ మరియు అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఇందిరానగర్ లోని ఫ్లవర్ బర్డ్స్ స్కూల్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప మాల ధరించిన విద్యార్థులను స్కూల్‌లోకి అనుమతించకుండా, స్కూల్‌కి రావాలంటే మాల తీసేసి రావాలి, లేకపోతే టిసి ఇచ్చి పంపిస్తాం అని ప్రిన్సిపాల్ దురుసుగా ప్రవర్తించారని తల్లిదండ్రులు ఆరోపించారు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బిజెపి 135 డివిజన్ కమిటీ, అయ్యప్ప సేవా సమితి, మాల ధరించిన భక్తులు కలిసి స్కూల్ ముందు ధర్నా నిర్వహించారు. నిరసనకు స్పందించిన ప్రిన్సిపాల్, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటామని, అయ్యప్ప మాల ధరించిన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని లిఖితపూర్వక హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 135 డివిజన్ బిజెపి అధ్యక్షులు గోగురి శ్రీధర్ రెడ్డి, బిజెపి నాయకులు శివ నాయుడు, యువ నాయకుడు శ్రీనాథ్, అయ్యప్ప భక్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆశీర్వదించి గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి పరుస్తా

**-సర్పంచ్ అభ్యర్థి వినోద రవీందర్..**



**చిన్న శంకరంపేట డిసెంబర్ 4( మన వార్త ప్రతినిధి)**ఆపదలో అండగా ఉంటూ గ్రామంలో అనేక రకాలుగా సేవలందిస్తూ ఏ సమస్య వచ్చినా తన భుజస్కందాలపై వేసుకొని గ్రామంలో ఉన్న సమస్యలను నెరవేరుస్తూ ప్రజల సమస్యల తన సమస్యలుగా భావిస్తూ గత పది సంవత్సరాలుగా ఒక జర్నలిస్ట్ గా పనిచేస్తూ ప్రజలకు అనేక రకాలుగా సేవలందించిన వ్యక్తి మూడ రవీందర్, చిన్న శంకరంపేట మండలం శంకరాజ్ కొండాపూర్ గ్రామానికి చెందిన మూడ రవీందర్ రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా శంకరాజ్ కొండాపూర్ గ్రామం బిసి మహిళకు రిజర్వేషన్ కావడంతో ఆయన సతీమణి వినోదను బరిలో ఉంచారు సతి గెలుపు కోసం పతి రవీందర్ గ్రామంలో ఇంటింటా తిరుగుతూ తన సతీమణిని గెలిపించాలని వేడుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఏ చిన్న సమస్య వచ్చినా ముందుండి ఆ సమస్యను నెరవేరుస్తానని, గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని, గతంలో కూడా గ్రామానికి ఎన్నో రకాలుగా సేవలు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. మహిళా రిజర్వేషన్ రావడంతో తన భార్యను బరిలో ఉంచడం జరిగిందని గ్రామస్తులు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని కలుపుకొని గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

# రోశయ్యకు నివాళులు అర్పించిన పురపాలకం



**జహీరాబాద్, డిసెంబర్ 4 (మన వార్త)**: సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు రోశయ్య చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం మేనేజర్ మహేష్ లాల్, ఏఈ వెంకట్, జూనియర్ అసిస్టెంట్ మురళి, కార్యాలయ సిబ్బంది అశ్వాక్, సాయి స్వరాజ్, రఘు, స్వరూప, రాణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రోశయ్య సేవలు చిరస్మరణీయం

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 04 (మన వార్త ప్రతినిధి):**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా,



తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పనిచేసిన కొణిజేటి రోశయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాన భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా యువజన క్రీడ సేవల అధికారి హనుమంత్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, ఇతర అధికారులతో కలిసి హాజరై, రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా ఎన్నో సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసి రాష్ట్రాన్ని వినూత్న సంస్కరణలతో అభివృద్ధి చేశారని తెలిపారు.. అనంతరం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గవర్నర్ గా పని చేసి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. రాజకీయాలలో స్వచ్ఛమైన వ్యక్తిగా గుర్తింపు పొందారని, రోశయ్య వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలి




**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, డిసెంబర్ 04 (మన వార్త ప్రతినిధి):**రాష్ట్రంలో రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో 3వ విడత నామినేషన్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని భీమారం మండలంలో భీమారం, పోలంపల్లి, ఆరేపల్లి గ్రామాలకు భీమారం గ్రామపంచాయతీ, బూర్గుపల్లి, నర్సింగాపూర్ (బి) గ్రామాలకు బూర్గుపల్లి గ్రామపంచాయతీ, దాంపూర్, ధర్మారం, కాజిపల్లి గ్రామాలకు కాజిపల్లి గ్రామపంచాయతీ లలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్, సిఐ నవీన్ లతో కలిసి సందర్శించి నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, నిర్ణీత గడువు దాటిన తర్వాత వచ్చే నామినేషన్లను తీసుకోకూడదని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితా పూర్తి వివరాలతో రూపొందించాలని, ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా నూతన బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులు జాగ్రత్త వహించాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణకు అవసరమైన సామాగ్రి జిల్లాలో అందుబాటులో ఉందని, అవసరం మేరకు వినియోగించుకోవాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలించి ఆహారం తయారీ సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించడంతో పాటు సిబ్బంది పరిశుభ్రత నిబంధనలను పాటించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుంది



**-దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ...**

**మధిర, డిసెంబర్ 4 ( మన వార్త):**పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ కోరారు.బుధవారం మండల పరిధి దెందుకూరు గ్రామంలో సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పగిడిపల్లి శ్రీనివాసరావుతో కలిసి వెంకటకృష్ణ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,దెందుకూరు గ్రామ ప్రజలు పగిడిపల్లి శ్రీనివాసరావుని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటే గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు.ప్రజా ప్రభుత్వం రెండేళ్లలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని,పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నదని,ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదిస్తే భవిష్యత్ లో మరిన్ని అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందని అన్నారు.రాజకీయ,సామాజిక సమీకరణాల్లో భాగంగా అవకాశం దక్కని ఆశావాహులు ఎవరు కూడా నిరాశపడవద్దని,రాబోయే రోజుల్లో వారికి మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు.పార్టీ గెలుపు కోసం కష్టపడిన వారికి తప్పక గుర్తింపు ఉంటుందని, సముచిత స్థానం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కల్పిస్తారని చెప్పారు.

# చెక్‌పోస్ట్ వద్ద బారికేడు ఢీకొట్టిన కారు




**-ఎలక్షన్ చెకపోస్ట్ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు...**

**-నిందితులను ట్రేస్ చెసి పట్టుకున్న బెజ్జంకి ఎస్సై సౌజన్య...**

**బెజ్జంకి,డిసెంబర్ 4 (మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం దేవక్కపల్లి స్టేజ్ ఎలక్షన్ చెక్‌పోస్ట్ వద్ద డ్యూటీలో ఉన్న ఎస్ఎస్‌టి సిబ్బందిని బుధవారం అర్ధరాత్రి సమయంలో ఇద్దరు యువకులు మద్యం మత్తులో కారుతో ఢీకొట్టిన ఘటన చోటుచేసుకుంది.చెక్‌పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన బారికేడును ఢీకొట్టడంతో,విధి నిర్వహణలో ఉన్న రాజగోపాలపేట పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ సిద్ధి రాములు పొట్ట భాగంలో బారిగేట్ తాకడం తీవ్రంగా గాయపడ్డారు.ఘటన అనంతరం నిందితులు అక్కడినుంచి పారిపోయారు.తదుపరి,బెజ్జంకి మండలం స్థానిక ఎస్సై బి.సౌజన్య వెంటనే స్పందించి పారిపోయిన నిందితులను ట్రేస్ చేసి పట్టుకొని వారిని అదుపులోకి తీసుకున్నారు.విచారణ చేయగా నిందితుల వివరాలు 1.ఇజ్జగిరి ఆదిత్య (29),2.సాతినేని అమృత్ కోటి (25)అని గుర్తించగా,వీరు ఇద్దరూ కరీంనగర్ వాసులని తెలిసింది.వారిద్దరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసిన ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై బి.సౌజన్య తెలిపారు.


# మాజీ సీఎం రోశయ్య వర్ధంతి



**-నివాళులు అర్పించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త డిసెంబర్ 04** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం కొణిజేటి రోశయ్య వర్ధంతిని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అండ్ క్రీడల శాఖ అధికారి రాందాస్, ఏవో రాంరెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయాలు తనిఖీ చేసిన జిల్లా వ్యయ పరిశీలకులు



**రాజన్న సిరిసిల్ల, మన వార్త డిసెంబర్ 04**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి/ఇల్లంతకుంట గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పలు ఎంపీడీఓ కార్యాలయాలను ఎన్నికల జిల్లా వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ గురువారం తనిఖీ చేశారు. బోయినపల్లి, ఇల్లంతకుంట ఎంపీడీఓ కార్యాలయాలను పరిశీలించారు. అక్కడ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి నవీన్, భారతి, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో అదనపు కలెక్టర్ పరిశీలన

**రాజన్న సిరిసిల్ల, మన వార్త డిసెంబర్ 04** వేములవాడ అర్బన్ మండలం అనుపురం, బోయినపల్లి మండలం మానువాడలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి తహసీల్దార్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అవినీతికి అడ్డుకట్ట పారదర్శక పాలనే నా లక్ష్యం...



**చేగుంట డిసెంబర్ 4( మన వార్త ప్రతినిధి )** రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా చేగుంట గ్రామపంచాయతీ రిజర్వేషన్ లో భాగంగా బీసీ మహిళ రావడంతో సర్పంచ్ అభ్యర్థిగా డంపాల రమ్య డిష్ రాజ్ నామినేషన్ వేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని గ్రామస్తుల సహకారాన్ని తీసుకుంటూ చేగుంట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆమె తెలిపారు, ఇలాంటి అవినీతికి తావివ్వకుండా పారదర్శక పాలన కొనసాగిస్తానని పంచాయతీ పాలనలో ఇతరుల ఎవరిది కూడా జోక్యం ఉ ఒడకుండా చూసుకుంటానని ఆమె తెలిపారు గ్రామపంచాయతీలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ప్రతి పనిని త్వరగా సులభంగా అయ్యే విధంగా కృషి చేస్తానని గ్రామంలో మిగిలిపోయిన పనులు అన్నిటిని కూడా త్వరగా పూర్తిచేసి గ్రామాన్ని అభివృద్ధి పరుస్తానని తెలిపారు. యువత చెడు మార్గాన వెళ్లకుండా వారికి మంచి కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ విద్యావంతులైన యువతకు ఉద్యోగ ఉపాధి సౌకర్యం కల్పిస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు.

## ఘనంగా దత్త జయంతి ఉత్సవాలు...

**చిన్న శంకరంపేట డిసెంబర్ 4( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండల కేంద్రంలో అనంతపద్మనాభస్వామి దేవాలయం వద్ద దత్త జయంతి ఉత్సవాలు మండలంలో ఘనంగా నిర్వహించారు




గురువారం అనంత పద్మ స్వామి గుట్టపై అచల బోధ నంద ఆశ్రమం ఆధ్వర్యంలో కామదేనువు యజ్ఞం చేశారు, పీఠాధిపతి జ్ఞానానంద జ్ఞానేశ్వర్ మహారాజ్ ఆధ్వర్యంలో శిష్య బృందం సామూహిక పాదపూజ దత్తాత్రేయ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆశ్రమ వ్యవస్థాపకులు అచల బోదానంద యోగేశ్వర్ మహారాజ్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు బజన కార్యక్రమాలు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పూజారి సంగమేశ్వర్ మాట్లాడుతూ దేవాలయం వద్ద దత్త జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని. గురువారం దత్త పౌర్ణమి సందర్భంగా అనంతపద్మనాభస్వామి దేవాలయం వద్ద కామదేను హోమం తో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారని తెలిపారు, మార్గశిర మాసం దత్త పౌర్ణమి సందర్భంగా కామదేను యజ్ఞంలో పాల్గొన్న నిర్వహించిన అనేక జన్మల పుణ్యం కలుగుతుందని పూజారి తెలిపారు.

## జెడ్ పి హెచ్ ఎస్ మా పల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా మాక్ పోలింగ్

**రాజన్న సిరిసిల్ల, మన వార్త డిసెంబర్ 04** నేడు జడ్పీహెచ్ఎస్ నిమ్మపల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జ్ఞానేందర్ బాబు ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ విద్యార్థులతో మాక్ పోలింగ్ నిర్వహించడం జరిగింది. 100% నిజమైన ఎన్నికల వలె రిటర్నింగ్ ఆఫీసర్లు నోటిఫికేషన్ జారీ చేయడం, ఓటర్ లిస్టులు తయారు చేయడం, నామినేషన్ ప్రక్రియ, ఓటర్ స్లిప్పులు ఓటర్లకు పంచడం, ఎన్నికలలో పోటీ చేయు విద్యార్థులు తమను గెలిపిస్తే ఏమేమి పనులు చేస్తారో? ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేయడం, ఓటు వేయమని అభ్యర్థించడం జరిగింది. రెడ్ హౌస్, గ్రీన్ హౌస్, బ్లూ హౌస్, వైట్ హౌస్ లకు నలుగురు విద్యార్థుల చొప్పున పోటీ చేయగా రెడ్ హౌస్ కు బందెల ప్రీతి, సామల యుగంధర్, వైట్ హౌస్ కు మారుపాక సమజ్ఞ , మహమ్మద్ అబ్దుల్ ఉమర్ , బ్లూ హౌస్ కు దువ్వ శాశ్విత, గొర్రె జస్వంత్ , గ్రీన్ హౌస్ కు జనగామ విష్ణు ప్రియ, స్తంభంపల్లి అభిచరణ్ పోటీ చేయగా, రెడ్ హౌస్ సోమల్ల యుగంధర్ బ్లూ హౌస్ నుండి గొర్రె జస్వంత్, వైట్ హౌస్ నుండి షేక్ అబ్దుల్ ఉమర్, గ్రీన్ హౌస్ నుండి స్తంభంపల్లి అభిచరణ్, విజయం సాధించారు. రిటర్నింగ్ ఆఫీసర్ గా నల్ల దేవిక,ఆఫీసర్ లు గా హెబసోహన, పోలింగ్ ఆఫీసర్లుగా నల్ల వైశాలి, కమ్మరి శివ నిత్య, మల్యాల లిప్సిక, ప్రిసైడింగ్ ఆఫీసర్గా పూజ శ్రీ, లిప్సిక, డప్పుల మేఘన వ్యవహరించారు. ఈ పాఠశాలలో 143 మంది విద్యార్థులు ఉండగా 135 ఓట్లు పోలవ్వడం విశేషం. అనంతరం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ... భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం గల ప్రజాస్వామ్య దేశమని, ప్రజాస్వామ్యం లో ఎన్నికలు అత్యంత ప్రాముఖ్యమైనవని, ప్రజాస్వామ్యానికి తలమానికమని, ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలు ఆవశ్యకమని, ప్రజలు ఓటు విలువ తెలుసుకొని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే గుండాలకు, లంచగొండులకు, అవినీతిపరులకు, స్వార్థపరులకు ఓటు వేయకుండా నిస్వార్థంగా ప్రజలకు సేవజేసే ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవాలి అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల పాత్ర ప్రాథమికమైనది, ఎందుకంటే అవి ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకోవడానికి, ప్రభుత్వం తమ ప్రజలకు జవాబుదారీగా ఉండేలా చేయడానికి ఒక మార్గాన్ని అందిస్తాయి. ఎన్నికలు పౌరులకు ప్రభుత్వంలో పాల్గొనే అవకాశాన్ని ఇస్తాయనీ, తద్వారా వివిధ రాజకీయ పార్టీలు మరియు అభ్యర్థుల నుండి తమ నాయకులను ఎంచుకోవచ్చునన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్ఞానేందర్ బాబు మాట్లాడుతూ... ఈ ప్రక్రియ ద్వారా, ప్రభుత్వం ప్రజలచేత నియంత్రించబడుతుంది. ప్రజలు తమ తరపున నిర్ణయాలు తీసుకునే ప్రతినిధులను ఎన్నుకోవడానికి ఎన్నికలు ఒక మార్గం మన్నారు. ఎన్నికలు ప్రభుత్వ అధికారులను ప్రజలకు జవాబుదారీగా ఉండేలా చేస్తాయన్నారు. ఎందుకంటే తమ పనితీరు ఆధారంగా ప్రజలు వారిని తిరిగి ఎన్నుకోవచ్చు లేదా తొలగించవచ్చన్నారు. ఎన్నికలు ప్రజలు ప్రజాస్వామ్యంలో చురుకుగా పాల్గొనడానికి వీలు కల్పిస్తాయన్నారు. అధికార బదిలీ: ఎన్నికల ద్వారా శాంతియుతంగా అధికార బదిలీ జరుగుతుందన్నారు. ఇది రాజకీయ స్థిరత్వానికి దోహదం చేస్తుందన్నారు. ఎన్నికలు ప్రజల అభిప్రాయాలు మరియు ప్రాధాన్యతలను ప్రతిబింబిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేముల జ్ఞానేంధర్ బాబు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, సీనియర్ ఉపాధ్యాయులు దుమాల రమానాథరెడ్డి, ఉపాధ్యాయులు చకినాల భాస్కర్, విక్కుర్తి హనుమాన్లు గౌడ్, చర్లపల్లి స్వాతి, బీరవెల్లి శ్రీదేవి, పేరికారి సబిత, దాసరి వనిత, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రచారంలో తెలంగాణ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య



**భద్రాచలం, డిసెంబర్ 04. (మన వార్త ప్రతినిధి ).** భద్రాచలం గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించిన కాంగ్రెస్,పార్టీ తరపున గౌరవ తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య క్రియాశీలంగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంలో భద్రాచలంలోని రామాలయ గుడి పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పూనెం కృష్ణని,అలాగే ఒకటో వార్డు సభ్యుడిగా పోటీ చేస్తున్న చెంచు సుబ్బారావుని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరుతూ, అభ్యర్థుల గుర్తులతో కూడిన బ్యాలెట్ నమూనాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్యాంపెయినింగ్ కార్యక్రమాలు ఉత్సాహంగా కొనసాగాయి.

## మీ ప్రతీసమస్యకు పరిష్కారం చూపిస్తా ఒక్క అవకాశం కల్పించండి : బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఇర్ప సంధ్యారాణి



**చర్ల, డిసెంబర్ 04. (మన వార్త ప్రతినిధి ).** కొయ్యూరు గ్రామ పంచాయతీ అబివృద్ధికై సర్పంచ్ అభ్యర్థిగా సిపిఎం పార్టీ,బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఇర్పా సంధ్యారాణి పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఇర్ప సంధ్యారాణి మాట్లాడుతూ నా యొక్క ఎన్నికల గుర్తు ఉంగరం, ఉంగరం గుర్తు పై మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి ధీవించగలరని కోరారు. సర్పంచ్ గా ఒక్క అవకాశం కల్పిస్తే కొయ్యూరు పంచాయతీ పరిధిలోని తాగునీరు,రోడ్లు,వీధిదీపాలు, అంగన్వాడీ భవనాలు ఇలా అనేక సమస్యలు ఉన్నాయని సమస్యలు అన్నీ పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ మీ ఇంటి బిడ్డగా దీవించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

## నరేంద్రమోడీ పథకాలే బిజేపి అభ్యర్థులను గెలిపిస్తాయి



**భద్రాద్రి కొత్తగూడెం, చర్ల, డిసెంబర్ 04. (మన వార్త ప్రతినిధి).** గురువారం నాడు చర్ల మండల భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయం నందు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ అనుసరించ వలసిన విధి విధానాలు చర్చించారు. పార్టీ అధికార అభ్యర్థి ఎట్టి ఆమని గెలిచే విధంగా ప్రణాళిక ఏర్పాటు చేసి గెలుపే ధ్యేయంగా ప్రజల్లోకి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పథకాలు తీసుకొని వెళ్ళాలి,అదేవిధంగా ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ ఆదేశాల ప్రకారం ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు మచ్చా వీర్రాజు సర్పంచ్ అభ్యర్థి ఎట్టి ఆమనికి సంపూర్ణ మద్దతు పలికారు.

## ఒక్క అవకాశం ఇస్తే గతంలో చూడని అభివృద్ధి చేసి చూపిస్తాం

**-బిఎస్పీని గెలిపించండి కుల మత భేదాలు లేకుండా ప్రజలందరి సమస్యలు పరిష్కరిస్తాం...**

**-కొండా చరణ్ బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు...**

**భద్రాద్రి కొత్తగూడెం, చర్ల, డిసెంబర్ 04. ( మన వార్త ప్రతినిధి).** చర్ల మండల కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో ఎన్నికల ప్రచార ప్రారంభ సమావేశన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి కొండా చరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ పదవికి బిఎస్పీ బలపరిచిన అభ్యర్థి గుర్రాల దుర్గాభవాని ఎన్నికల గుర్తు కత్తెర గుర్తు వచ్చిందనీ చర్ల మేజర్ పంచాయతీలోని ప్రజలు మీ అమూల్యమైన ఓట్లను కత్తెర గుర్తుపై వేసి బహుజన ఉద్యమ నాయకురాలైన గుర్రాల దుర్గ భవానినీ అత్యధిక మెజారిటీతో మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. ఖద్దరు బట్టల కరెన్సీ రాజకీయాలను ఓడించాలని సర్వ సమానత్వం గల సుపరిపాలన అందిచగల బీఎస్పీకి అధికారం ఇవ్వలని గుర్రాల దుర్గ భవాని గెలుపు చర్ల మేజర్ పంచాయితీ అభివృద్ధికి మలుపని అన్నారు. ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి అన్ని హామీలను అమలు చేస్తామని ప్రజా క్షేమం పంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు మేనిఫెస్టో:శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ భూమిని అక్రమార్కుల చరనుండి విడిపించి ఆలయ కమిటీకి అప్పగిస్తాం,మసీదు భూమిని ఆక్రమణలకు గురి కాకుండా కాపాడి మసీదు కమిటీకి అప్పగిస్తాం,వక్ఫ బోర్డులో ఎక్కిస్తాం,మంచినీటి సమస్య పరిష్కారం కొరకు చర్ల మండల కేంద్రంలో అదనపు వాటర్ ట్యాంకులని నిర్మిస్తాం,ఓసి,బీసీ,ఎస్సి, ఎస్టీ,అభ్యుదయ భవనాలను నిర్మిస్తాం,చర్ల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వెనుక గల మసీద్ రోడ్డులో ఉన్న ప్రభుత్వ పార్కులో వ్యాయామ పరికరాలను, పిల్లలు ఆడే ఆట వస్తువులను ఏర్పాటు,మండల కేంద్రంలో ఐదు ఎకరాల క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేస్తాం,క్రీడల నిర్వాహానకు ప్రతి ఏటా యాభై వేల రూపాయల ఆర్థిక సహకారం అందిస్తాం,చర్ల పంచాయితీలో నివాసులై ఉన్న విలేకరులకు ఐదు సెంట్ల ఇంటి స్థలం కేటాయిస్తాం,అర ఎకరం భూమి కేటాయించి విలేకరులు అందరికి ఉపయోగపడేలా నాలుగు గదుల ప్రెస్ క్లబ్ భవన్ నిర్మిస్తాం,ప్రతి ఏడాది క్లబ్ నిర్వాహానకు ప్రత్యేకంగా లక్ష్య రూపాయల ఆర్థిక నిధి కేటాయిస్తాము. జిపి కాంప్లెక్స్ అద్దె రేట్లు తగ్గిస్తాం,సరిపడా మరుగుదొడ్లు నిర్మిస్తాం, కళారవళి వారు నిర్వహిస్తున్న ప్రజారంజిత కార్యక్రమాలకు ప్రోత్సాహకంగా ప్రతి ఏటా ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహకారం అందిస్తాం,కులం మతంతో సంబంధం లేకుండా ఇంటి స్థలం లేని కుటుంబాలకు ఐదు సెంట్ల ఇంటి స్థలం ఇస్తాం,పేద విద్యార్థుల ఉన్నత చదువులకు,పేద ప్రజల అత్యవసర వైద్య%శీ% సహకారానికి ప్రతి ఏడాది ఐదు లక్షల సహకార నిదిని ప్రత్యేకంగా ఏర్పాటు,హైస్కూల్,ఇంటర్, డిగ్రీ చదివే చర్ల పంచాయితీలోని బాల బాలికలకు ప్రోత్సహకంగా ఉచితంగా నోట్ బుక్స్,సైకిల్ లు పంపిణి చేస్తాం,ప్రభుత్వ హై స్కూల్,ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్,జూనియర్ కాలేజీలలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు,చర్ల పంచాయతి కేంద్రంగా ఫైర్ స్టేషన్ ఏర్పాటు,చర్ల నుండి హైదరాబాద్,గుంటూరుకి వెళ్లి రావడానికి రెండు ప్రభుత్వ బస్సుల ఏర్పాటు,ఆటో,మ్యాజిక్ స్థాండ్ లకు పర్మినెంట్ స్థలం కేటాయించి విశ్రాంతి భవనాలు నిర్మిస్తాం,ప్రతి ఏటా యాభై వేల రూపాయలు ఆటో, మ్యాజిక్ కార్మికుల సంక్షేమనికి ఆర్థిక సహకారం అందిస్తాం,చర్ల పంచాయితిలో జరిగే పెళ్లిళ్లు ఫంక్షన్లు తదితర కార్యక్రమాలకు అవసరమయ్యే టెంట్లు కుర్చీలు పంచాయతీ నుంచి ఉచితంగా ఏర్పాటు చేస్తాం,ఎవరైనా మరణించిన యడల అంతిమయాత్ర రథ%శీ% (విత్ డీజిల్),ఐస్ బాక్స్ ఉచితంగా అందిస్తాం,శివాలయం,శ్రీ కనక దుర్గమ్మవారి ఆలయం, త్రికూట దేవాలయం (శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం), ముత్యాలమ్మవారి ఆలయం, శ్రీ సీతారామా లక్ష్మణ భక్త ఆంజనేయ స్వామి ఆలయం,సాయి బాబా ఆలయాలలో జరిగే పవిత్ర పూజా కార్యక్రమాలకు ప్రతి ఏటా ప్రతి గుడికి లక్ష్య రూపాయల చొప్పున ఆర్థిక సహకారం అందిస్తాం,చర్ల పంచాయితిలో ఉన్న మసీదు,చర్చిల నిర్వాహానకు ప్రతి ఏటా యాభై వేల రూపాయలు ఆర్థిక సహకారం అందిస్తాం,సేవకు,సాయానికి మారుపేరైన మేమున్నాం,చేయూత స్వచ్ఛంద సంస్థలకు ప్రతి ఏటా ఒక్కోక్క సంస్థకు లక్ష రూపాయల ఆర్థిక సహకారం అందిస్తాం,పది లక్షల రూపాయలతో అద్భుతమైన గిరిజన మ్యూజియం కట్టిస్తాం,ఎకరం ప్రభుత్వ భూమి కేటాయించి చర్ల నడి బొడ్డున స్విమ్మింగ్ ఫుల్ నిర్మిస్తాం,అర్హులైన అందరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు,లోన్లు, పింఛన్లు సక్రమంగా వచ్చేలా చేస్తాం,చర్ల పంచాయితీ పరిసరాల్లోకి కోతులు రాకుండా శాశ్వత పరిష్కర చర్యలు తీసుకుంటాం,చర్ల పంచాయితీలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కానింగ్ ఏర్పాటు,ఫ్రీ కంప్యూటర్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు, నిశనాతులైన ఇద్దరు ఉపాధ్యాయనీలతో ప్రతి రోజు యాభై మంది విద్యార్థిని విద్యార్థులకు,ఆసక్తి గల వారికి ఫ్రీ కంప్యూటర్ కోచింగ్ క్లాసులు నిర్వహిస్తాం,పంచాయతీ వ్యాప్తంగా డ్రైనేజీలు అంతర్గత రోడ్లు నిర్మిస్తాం,శ్రీ సాయి బాబా గుడి,ప్రభుత్వ జూనియర్ కాలేజీ రోడ్డులో ఉన్న మద్యం దుకానాన్ని వేరే చోటుకు మారుస్తాం,బడ్డీలో కుట్టు మిషన్ల పెట్టుకొని జీవనం సాగిస్తున్న గౌరవ టైలర్లకు ప్రత్యేకంగా కాంప్లెక్స్ కట్టిస్తాం (ఐదు సంవత్సరాల వరకు ఎవరు ఎటువంటి అద్దె చెల్లించానవసరంలేదు),బడ్డీల్లో హెయిర్ సెల్యూన్స్ నడుపుతున్న సోదర నాయి బ్రాహ్మణులకు ప్రత్యేకంగా కాంప్లెక్స్ కట్టిస్తాం, అవసరమైన సమాగ్రీని ఉచితంగా అందిస్తాం. (ఐదు సంవత్సరాల వరకు ఎటువంటి అద్దె ఉండదు)అవసరం అయిన ప్రతి చోట వెంటనే కరెంట్ స్థంబాలు ఏర్పాటు,నీతి నిజాయితీగా ప్రజలకు జవాబుతారితనంగా ఉంటూ భారత రాజ్యాంగాన్ని సర్వదా అనుసరిస్తూ సర్వ సమానత్వాన్ని మతసామరస్యాన్ని పాటిస్తూ అందరిని గౌరవిస్తూ ప్రజల ఆశీస్సులతో సుపరిపాలన కొనసాగిస్తాం అన్నారు.



# ఉండమ్మా బొట్టు పెడతా నాకే ఓటెయ్యి...

**–ప్యాటగడ్డ సర్పంచ్ అభ్యర్థి లావణ్య చత్రు నాయక్...**

**చిన్న శంకరంపేట డిసెంబర్ 4( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం ప్యాటగడ్డ



గ్రామపంచాయతీ నూతనంగా ఏర్పాటు కావడంతో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో మొదటిసారి ఎన్నికలు జరగబోతున్నాయి, రిజర్వేషన్ లో భాగంగా ఎస్టీ మహిళ రావడంతో సర్పంచ్ అభ్యర్థిగా లావణ్యచత్రు నాయక్ బరిలో ఉన్నారు, పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఆమె ప్రచారంలో దూసుకెళ్తున్నారు "ఉండమ్మా బొట్టు పెడతా నాకే ఓటెయ్యి" అంటూ ప్రచారాన్ని కొనసాగించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతనంగా గ్రామపంచాయతీగా మా గ్రామం ఏర్పడిందని మొదటిసారిగా ఎన్నికలు జరగబోతున్నాయని నూతనంగా ఏర్పడ్డ గ్రామపంచాయతీకి మొదటి సర్పంచిగా గ్రామస్తుల అందరి సహకారంతో గెలవబోతున్నానని అందరి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని ఆమె తెలిపారు. ప్యాటగడ్డ గ్రామస్తులు అంతా కూడా తమ విజయానికి మద్దతుగా ఉంటున్నారని వారి ఆశీర్వాదంతో ఎన్నికలలో గెలిచి గ్రామాన్ని వారి సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే ఎంపీ సహకారంతో గ్రామానికి కావలసిన నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

# నామినేషన్ సెంటర్స్, చెక్ పోస్టులు ఆకస్మిక తనిఖీలు..

**–జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే...**

**రాజన్న సిరిసిల్ల, వార్త డిసెంబర్ 04**గ్రామపంచాయితీ ఎన్నికల సందర్భంగా ఎల్లారెడ్డిపేట , ముస్తాబద్ మండలలో ఏర్పాటు చేసిన నామినేషన్ సెంటర్స్ తో పాటుగా పెద్దమ్మ ,వెంకట్రావుపల్లి చెక్



పోస్టలను ఆకస్మికంగా తనిఖీ చేసి విధుల్లో ఉన్న సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..సర్పంచ్ ఎన్నికలు నిర్వహించే గ్రామ పంచాయతీలకు ,వార్డులకు మూడవ విడత నామినేషన్ ప్రక్రియ ప్రారంభ కావడం జరిగిందని , నామినేషన్ ప్రక్రియకు అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లును చేయడం జరిగిందన్నారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ కొనసాగిస్తు అక్రమ మద్యం,డబ్బు రవాణాలను అడ్డుకునేందుకు ప్రతీ వాహనాన్ని చెక్‌పోస్టుల వద్ద క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా పోలీసు యంత్రంగం పకడ్బందీ చర్యలు చేపడుతుందని,దీనిలో భాగంగా పోలీస్ సిబ్బంది గ్రామాలను తరచూ సందర్శిస్తూ ఎన్నికలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నమని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లగించిన వారిపై ఇప్పటికే ఒక కేసు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలో అక్రమ మద్యం తయారీ, రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి బెల్ట్‌షాపులపై ఆకస్మిక దాడులు నిర్వహించగా, 20 కేసుల్లో 209 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందని,శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 158 కేసుల్లో 657 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఎస్పీ గారి వెంట సి.ఐ లు శ్రీనివాస్, మొగిలి,ఎస్.ఐ లు గణేష్, అనిల్ సిబ్బంది ఉన్నారు.

# భద్రాచలం ఆదివాసీ చిన్నారి అంతర్జాతీయ సాహిత్య వేదికపై ప్రతిభ



**భద్రాచలం, డిసెంబర్ 4. (మన వార్త ప్రతినిధి).** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో జరిగిన "అంతర్జాతీయ బాల రచయితల సమ్మేళనం బాలసాహిత్య భేరి"లో భద్రాచలానికి చెందిన ఆదివాసీ చిన్నారి తన ప్రతిభతో వెలుగులు నింపింది. యజ్ఞజా మోడల్ స్కూల్ విద్యార్థిని మడివి గురుత్వ సమందా సింగ్ కథా విభాగంలో "పేన్ పండుం అడివి రహస్యం" అనే కథను చెప్పి నిర్వాహకులు, వీక్షకుల ప్రశంసలు పొందింది. ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఐఏఎస్ గురువారం తన ఛాంబర్‌లో సమందా సింగ్‌ను అభినందించి, తానా సంస్థ తరఫున అందిన ప్రశంసా పత్రాన్ని ఆమెకు అందజేశారు. ఆదివాసీ సంస్కృతిని, పేన్ పండుగ ఔనత్యాన్ని కథారూపంలో ప్రతిబింబించిన సమందా కృషిని ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో ఆదివాసీ రచయితల సంఘం వ్యవస్థాపక కార్యదర్శి గుమ్మడి లక్ష్మీనారాయణ రచించిన ఆది యోధులు అజరామరులు, అనంతయానం (ఆదివాసుల బతుకు పయనం) పుస్తకాలు మరియు ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెనక ప్రభాకర్ రచించిన తూత కొమ్ము పుస్తకాలను రచయితలు ప్రాజెక్టు అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా రచయితలతో వారి రచనలలోని విషయాలు, ప్రాముఖ్యతపై చర్చించిన బి. రాహుల్ వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమందా తల్లిదండ్రులు మడివి నెహ్రూ దంపతులు, ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు మడివి రవీంద్రనాథ్ ఠాగూర్, పాఠశాల యాజమాన్యం ప్రతినిధులు ఉషారాణి, భవాని తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలందించారు : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 4( మన వార్తా ప్రతినిధి )**ప్రజా ప్రతినిధిగా కొణిజేటి



రోశయ్య గొప్ప సేవలు అందించారని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య నాల్గవ వర్ధంతి సభను ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం, నిస్వార్థ సేవకే అంకితమైందని ఆయన సేవలను గుర్తు చేశారు. ఆచరణలో సాధారణత, పరిపాలనలో ప్రతిభ ఆయన ప్రత్యేకతని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తు కోసం కొణిజేటి రోశయ్య ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామిరెడ్డి, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో 'మానే'కు విస్తృత ప్రజా మద్దతు రావులపల్లి రాంప్రసాద్

**భద్రాచలం, డిసెంబర్ 4. (మన వార్త ప్రతినిధి).** భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్, సిపిఎం, గోండ్వానా దండకారణ్య పార్టీ, ఆదివాసి జేఏసీ సంయుక్త కూటమి తరపున బరిలో ఉన్న బిఆర్ఎస్ అభ్యర్థి మానే రామకృష్ణకు విస్తృత ప్రజా మద్దతు



లభిస్తోందని ప్రచార కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో స్థానికులు హాజరవుతూ ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారని తెలిపారు. గురువారం పట్టణంలోని 9, 11, 18, 19, 20వ వార్డుల్లో మానే రామకృష్ణ పర్యటించి ప్రజలను కలసి మద్దతు కోరారు. ఆయా వార్డుల్లో ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రజా సమావేశంలో మాట్లాడుతూ మానే రామకృష్ణ, "సర్పంచ్‌గా అవకాశం లభిస్తే భద్రాచలాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దుతాను. పట్టణ సమస్యలను సమయానుకూలంగా పరిష్కరించి, పుణ్యక్షేత్ర భద్రాచలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాను" అని తెలిపారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ, "మానే గెలుపు అభివృద్ధికి మలుపు అవుతుంది. ఈ ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి మధ్య జరిగే పోరాటం. కొందరు ధనదాహంతో కుట్రలకు పాల్పడుతున్నా, ప్రజల విశ్వాసం ప్రజాస్వామ్యాన్ని కాపాడుతుంది" అని వ్యాఖ్యానించారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో మానే విజయం తథ్యమని రాంప్రసాద్ పేర్కొన్నారు. బిఆర్ఎస్, సిపిఎం, గోండ్వానా దండకారణ్య పార్టీ, ఆదివాసి జేఏసీ నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని అన్ని వార్డుల్లో తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. భద్రాచల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ ప్రజల మద్దతుతో దూకుడుగా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. "ప్రజలతో ప్రయాణం ప్రజలే బలం" అనే నినాదంతో గ్రామంలో ప్రతి వర్గానికీ చేరువవుతూ తన అభ్యర్థిత్వాన్ని బలపరుస్తున్నారు. ప్రతీ వాడ, వీధిలో ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటూ, అభివృద్ధి పథంలో భద్రాచలాన్ని ముందుకు తీసుకెళ్లాలన్న సంకల్పంతో ఆయన తన ప్రచార యాత్రను ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. ప్రజల అండదండలతో జరుగుతున్న ఈ ప్రచారం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మానే రామకృష్ణ మాట్లాడుతూ, "భద్రాచల అభివృద్ధి కోసం అందరి సహకారంతో సమగ్ర ప్రణాళికను అమలు చేయడం మా లక్ష్యం. ప్రజల విశ్వాసమే నా బలం," అని తెలిపారు. స్థానిక యువత, మహిళా సంఘాలు, పెద్దలు ఆయనను అభినందిస్తూ మద్దతు తెలుపుతున్నారని ఆశభావం వ్యక్తం చేశారు.

# అడిషనల్ ఎస్పీ ఇల్లంతకుంటలో పరిశీలన...




**–నామినేషన్ కేంద్రాల్లో ఏర్పాట్లు,సెక్యూరిటీ సమీక్ష...**

**ఇల్లంతకుంట,డిసెంబర్ 4 ( మన వార్త ప్రతినిధి )**స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో,ఇల్లంతకుంట మండలంలోని నామినేషన్ కేంద్రాలను సిరిసిల్ల జిల్లా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య గురువారం తన సిబ్బందితో కలిసి పరిశీలించారు. పెద్ద లింగాపూర్,ఇల్లంతకుంట,వంతడుపుల, గాలిపెల్లి,పొత్తూరు కేంద్రాల్లో ఏర్పాట్లు,సౌకర్యాలు,సిబ్బంది నియామకాలను సమీక్షించారు. కేంద్రాల్లో ఉన్న ఆర్వో,ఏఆర్ఓలతో మాట్లాడి,అవసరమైన వివరాలను తెలుసుకున్న ఎస్పీ,పోలింగ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా పోలీస్ సిబ్బందిని పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయబడిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఫసియుద్దీన్,హెడ్ కానిస్టేబుల్ రాజేందర్,బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ ఆర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బోణి ఏకగ్రీవమైన మాందాపూర్ తాండ...



**చిన్న శంకరంపేట డిసెంబర్ 4 ( మన వార్త ప్రతినిధి )**సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏకగ్రీవం కావడంతో మండలంలో కాంగ్రెస్ పార్టీ బోణి కొట్టింది మండలంలోని తురకల మాందాపూర్ తండా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భానోత్ అశోక్ తో పాటు 8 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి, దీంతో సర్పంచ్ గా అశోక్ నాయక్ ఎన్నిక ఖరారైంది, తండాలో వీరిపై ఎవరు నామినేషన్లు వేయకపోవడంతో సర్పంచ్ తో పాటు వార్డులు ఏకగ్రీవం అయ్యాయి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో గ్రామపంచాయతీకి మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ముఖ్యంగా విద్యావంతులైన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అందరితో కలిసి మెలిసి ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి పరుస్తానని గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

# భక్తి సంద్రంగా మారిన సారపాకు దత్త జయంతి వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం, సారపాక, డిసెంబర్ 04. (మన వార్త ప్రతినిధి ).** శ్రీశ్రీశ్రీ ద్వారకా సాయిబాబా వారి మందిరంలో గురువారం శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం కాకడ హారతి, గణపతి పూజతో ప్రారంభమైన ఈ వేడుకల్లో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. దేవులపల్లి సాయి కిరణ్ శర్మ ఆధ్వర్యంలో ఉ



దయం 9 గంటలకు లక్ష్మీ గణపతి, దత్త సాయి, నవగ్రహ, మృత్యుంజయ హోమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం దత్తాత్రేయ స్వామి వారికి పంచామృత రుద్రాభిషేకం చేసి, నూతన వస్త్రాలతో అలంకరించారు. ఆలయ ఆవరణ భక్తజన సమూహంతో నిండిపోయి కోలాహలంగా మారింది. సాయి భక్త బృందం ఆధ్వర్యంలో జరిగిన భజన కార్యక్రమంలో భక్తులు తన్మయంలో మునిగారు. మధ్యాహ్నం 12 గంటలకు మహా హారతి అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ౸ "శ్రీ దత్త జయంతి సందర్భంగా భక్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది. సాయిబాబా, దత్తాత్రేయ స్వాముల అనుగ్రహం అందరికీ లభించాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు. సాయంత్రం సంధ్య హారతి అనంతరం సారపాక పురవీధుల్లో సాయిబాబా వారి పాదుక సేవ, పల్లకి సేవ కార్యక్రమాలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ పూజారి సంతోష్ మాట్లాడుతూ ౸ "ఆలయ అభివృద్ధికి భక్తులు ధన రూపంలో గానీ, వస్తు రూపంలో గానీ సహకరించి దాతృత్వాన్ని ప్రదర్శించాలి" అని కోరారు. ఈ వేడుకల్లో పురుషులు, మహిళలు, అయ్యప్ప స్వాములు విశేషంగా పాల్గొన్నారు.

# గాలిపెల్లి హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి కబడ్డీకి ఎంపిక...



**–హర్షవర్ధన్,అన్విత జూనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీకి ఎంపికైన పాఠశాల ప్రతిభావంతులు...**

**ఇల్లంతకుంట,డిసెంబర్ 04 ( మన వార్తా ప్రతినిధి )**ఇల్లంతకుంట మండలంలోని గాలిపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 51వ తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేకల పావని, ఫిజికల్ డైరెక్టర్ సాన్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. బాలురు విభాగంలో 10వ తరగతి చదువుతున్న బుర్ర హర్షవర్ధన్ నవంబర్ 5 నుండి 7 వరకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీల్లో పాల్గొంటున్నారు. జిల్లా స్థాయి పోటీలలో అతను అత్యంత ప్రతిభ కనబరిచాడు. బాలికల విభాగంలో 9వ తరగతి చదువుతున్న ఎండ్ర సంజన,కేశవేని అన్విత రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై నవంబర్ 2 నుండి 4 వరకు నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లో పాల్గొన్నారు. ఈ ఎంపికపై హెచ్.ఎం పావని,అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ బట్టు పద్మ శ్రీనివాస్,ఈ తరం యువజన సంఘం సభ్యులు,ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్థులు విద్యార్థులను అభినందించారు.

## సిపిఐ ని గెలిపిస్తే మల్లారాన్ని ఆదర్శ గ్రామంగా నిలుపుతా

**-సిపిఐ సర్పంచ్ అభ్యర్థి మందడపు రాణి...**

**మధిర డిసెంబర్4 (మనవార్త):**సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు సీపీఐని ఆదరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మల్లారం గ్రామ సిపిఐ సర్పంచ్ అభ్యర్థి మందడపు రాణి గ్రామ ప్రజలు కోరారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మల్లవరం సిపిఐ సర్పంచ్ అభ్యర్థి మందడపు రాణి బుధవారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,గత స్థానిక ఎన్నికల్లో అమరజీవి కామ్రేడ్ మందడపు నాగేశ్వరరావు ఎంపీటీసీ పోటీ చేస్తే గ్రామ ప్రజలు ఆయన్ని గెలిపించుకున్న తీరు నాగేశ్వరరావుపై గ్రామ ప్రజలు చూపించిన ఆదరాభిమానాలు మరువలేనిది అనీ రాణి స్పష్టం చేశారు.నాగేశ్వరావు గ్రామానికి సేవ చేయాలనుకున్న ఆయన మరణంతో గ్రామానికి సేవ చేయలేకపోయారని గ్రామానికి సేవ చేయాలనుకున్న తన ఆలోచన అయన భార్యగా నేను తీసుకున్నానని ఈ స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని నా భర్త నాగేశ్వరావుని ఆదరించినట్లే నన్ను ఆదరించి గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.సిపిఐని మల్లారం గ్రామ ప్రజలు గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా అన్నారు.ఈ ప్రచారంలో కరివేద రాంబాబు,దుర్గ భవాని, వెంకటేశ్వరరావు,చిన్న నాగమణి, గొల్లమందల శాంత కుమారి, మచ్చ వెంకటేశ్వరరావు,దాసరి సురేష్,కుటుంబరావు, కృష్ణ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలంలో హోటళ్లపై ఆహార భద్రతాధికారుల తనిఖీలు



**భద్రాచలం, డిసెంబర్ 4. (మన వార్త ప్రతినిధి).**ముక్కోటి ఏకాదశి అధ్యయన ఉత్సవాలు, తేప్పోత్సవం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో భద్రాచలానికి వచ్చే అవకాశం ఉన్నందున, భక్తులకు నాసిరకమైన ఆహార పదార్థాలు అందకుండా చర్యలు చేపట్టినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆహార భద్రత అధికారి శరత్ తెలిపారు. గురువారం నాడు భద్రాచలం పట్టణంలోని దేవస్థానం పరిసర ప్రాంతాలు, బ్రిడ్జి సెంటర్, కూనవరం రోడ్డులో ఉన్న హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హోటళ్లలో వంటగదుల్లో ఎటువంటి భద్రతా ప్రమాణాలు లేకుండా 10 కేజీల చికెన్, 20 కేజీల టమాటో గ్రేవీ, 5 కేజీల చిల్లి గ్రేవీ, 12 కేజీల రడ్డి చెల్లి గ్రేవీ వంటి ఆహార పదార్థాలు నిల్వ ఉంచినట్లు గుర్తించారు. సంబంధిత సామాగ్రిని యాక్ట్ నిబంధనల ప్రకారం సర్వే లైన్ కోసం నమూనాలు సేకరించగా, హోటల్ యజమానులకు మెరుగుదల నోటీసులు జారీ చేసినట్టు అధికారి తెలిపారు.ఈ తనిఖీల్లో జిల్లా ఫుడ్ సేఫ్టీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క జన్మదిన వేడుకలు

**మధిర డిసెంబర్4( మనవార్త):**తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రి, మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి మల్లు నందిని విక్రమార్క జన్మదిన వేడుకను మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ పారుపల్లి విజయ్ కుమార్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ వాసిరెడ్డి రవికుమార్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ముందుగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పుష్ప గుచ్ఛంతో అభినందించడం జరిగినది ఈ సందర్భంగా అద్దంకి రవికుమార్ మాట్లాడుతూ నందిని విక్రమార్క ప్రజా సేవలో మరిన్ని సేవలు చేసి ప్రజల గుండెల్లో నిలవాలని ప్రజా జీవితంలో ఉన్నత పదవులు సాధించాలని మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తొండలగోపవరం గ్రామపంచాయితీ సర్పంచ్ అభ్యర్థి షేక్ కన్నంసాహెబ్, కాంగ్రెస్ నాయకులు నరెడ్ల వెంకటరెడ్డి, చేబ్రోలు కృష్ణ, బొబ్బిళ్ళ వీర వెంకయ్య, తలుపుల బిక్షం, చేబ్రోలు సాంబయ్య, వేల్పుల సత్యం, కాశీబోయిన శేషుకుమార్, తదితరులు పాల్గొన్నారు



## జాప్యం లేకుండా సీఎంపిఎఫ్ సేవలు అందించేందుకు కృషి

**-సీఎంపిఎఫ్ రీజినల్ కమిషనర్ కే గోవర్ధన్...**

**మందమర్రి, డిసెంబర్ 04 (మన వార్త ప్రతినిధి):**ఉద్యోగులకు జాప్యం లేకుండా సీఎంపిఎఫ్ సేవలను త్వరగా అందించేందుకు కృషి చేస్తున్నామని సీఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ కే గోవర్ధన్ తెలిపారు. గురువారం ఏరియాలోని జిఎం కార్యాలయంలో ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ అధ్యక్షతన సీఎంపిఎఫ్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ గోవర్ధన్ మాట్లాడుతూ, సీఎంపీఎఫ్ పెన్షన్లకు సంబంధించిన లావాదేవి లు అన్నీ సి కేర్స్ పోర్టల్ తో మాత్రమే జరుగుతున్నట్లు తెలిపారు. అదే విధంగా కొత్తగా సీఎంపీఎఫ్ పెన్షన్ కి సంబంధించిన క్లెయిమ్స్ త్వరగా పూర్తి చేయడానికి ప్రయాస అనే పద్ధతిని తీసుకు వచ్చామన్నారు. బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు జీరో పెండింగ్ గా సీఎంపిఎఫ్ పెన్షన్ కు సంబంధించిన క్లైమ్ లు చెల్లింపు చేస్తున్నామన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సీఎంపీఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చునని తెలిపారు. కార్మికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ, ఈ ప్రయాస్ విధానంతో సీఎంపీఎఫ్, పెన్షన్ నకు సంబంధించిన సమస్యలు లేకుండా చూసేందుకు ప్రయత్నిస్తూ, చర్యలు తీసుకున్న అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం జివిల్ ప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి శంకర్, సీఎంపిఎఫ్ రీజనల్ కార్యాలయ సిబ్బంది, అన్ని గనుల సంక్షేమ అధికారులు, క్లరికల్ సిబ్బంది పాల్గొన్నారు.




## పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్



**మంచిర్యాల, డిసెంబర్ 04 (మన వార్త ప్రతినిధి):**గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరగాలనే లక్ష్యంగా పెట్టుకుని పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి రూరల్ సీఐ కార్యాలయంలో బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని రౌడీషీటర్లకు గురువారం బెల్లంపల్లి. ఏసీపీ రవి కుమార్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో బెదిరింపులు, గుంపులుగా తిరగడం, అభ్యర్థులపై ఒత్తిడి తేవడం, మద్యం, డబ్బులు, బహుమతులు పంపిణీలో పాల్గొనడం, పోలింగ్ బూతుల వద్ద కలహాలు సృష్టించడం వంటి ఏ రకమైన అక్రమ చర్యలు జరిగినా కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. శాంతి భద్రతలు భంగం కలిగించే ప్రయత్నాలు, స్థానిక కలహాలు, గుంపుల రాజకీయాలు, అభ్యర్థులపై దౌర్జన్యం చేయడం నేరం అని సూచించారు. చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడిన పీడీ యాక్ట్ సహా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సిఐ సిహెచ్ హనోక్, బెల్లంపల్లి టౌన్ సీఐ శ్రీనివాస్ రావు, తాండూర్ సీఐ దేవయ్య, సబ్ డివిజన్ ఎస్ఐ లు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలు నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలి

**-రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని...**

**-పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్...**

**-హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు రవికుమార్**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త డిసెంబర్ 04**గ్రామ పంచాయతీ ఎన్నికలు నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని ఆదేశించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని జిల్లాల కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి గరిమ అగ్రవాల్, జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు రవి కుమార్ తో కలిసి గురువారం హాజరయ్యారు.పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉప సర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాలపై ఎన్నికల కమిషనర్ సమీక్షించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాలలో ఉప సర్పంచ్ నియామకం నిబంధనల ప్రకారం జరిగే లో చూడాలన్నారు. నామినేషన్ల ప్రక్రియ చివరి దశకు చేరుకున్నందున సంబంధిత రిపోర్టులు టి- పోల్ నందు పెండింగ్ లేకుండా నమోదు చేయాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి వచ్చిన నామినేషన్లలో వాలీడ్ నామినేషన్ వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పనిసరిగా సౌకర్యం కల్పించాలని, ప్రతి మండలంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. బ్యాలెట్ పేపర్ నిబంధనల ప్రకారం ముద్రించాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఎటువంటి ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలు జరుగకుండా పక్కా నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పంచాయతీ ఎన్నికల్లో ఒక్క ఓటు కూడా చాలా ముఖ్యంగా మారుతుందని, అధికారులు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.లా అండ్ ఆర్డర్ అదనపు డిజిపి మహేష్ భగవత్ మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల సందర్భంగా నిర్వహించే తనిఖీలలో అక్రమంగా నగదు, మద్యం, ఆభరణాలను ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు తరలించే పక్షంలో నిబంధనల ప్రకారం సీజ్ చేయాలని, పోలింగ్ నాడు సరిహద్దు ప్రాంతాల్లో అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సీజన్ నడుస్తున్నందున రైతుల వద్ద నుంచి ఆధారాలు పరిశీలించాలని , పంట డబ్బులకు ఆధారాలు ఉంటే సీజ్ చేయవద్దని పేర్కొన్నారు. ఈ సమావేశంలోహౌడీఆర్డీఓ శేషాద్రి, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, డీపీఓ షరీఫుద్దిన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.




## జాలిగామ సర్పంచ్ బరిలో తాళ్ల సునీత ఆంజనేయులు గౌడ్




**-ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న సునీత ఆంజనేయులు గౌడ్...**

**గజ్వేల్ డిసెంబర్ 04 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తాళ్ల సునీత ఆంజనేయులు గౌడ్ పోటీ చేస్తున్నారు గురువారం ఇంటిటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడతానని, ప్రజల సమస్యలపై, గ్రామ సమస్యలపై దృష్టి పెట్టి వాటిని తీర్చే బాధ్యత తీసుకుంటానని, గ్రామంలో ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని వారి ఆర్థిక అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, మీ అమూల్యమైన ఓటు నాకు వేయాలని అభ్యర్థిస్తూ గ్రామ అభివృద్ధి లక్ష్యం అని అన్నారు, ముఖ్యంగా విద్యా వైద్యం ఉపాధి అవకాశాలు కల్పనకై కృషి చేస్తానని నన్ను ఆశీర్వదించాలని కోరారు

## వైద్య ఆరోగ్య పర్యవేక్షణతో సమీక్ష సమావేశం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 4 (మనవార్త ప్రతినిధి)**కొత్తగూడెం ఐ డి ఒ సి కార్యాలయంలో జిల్లాలోని వైద్య ఆరోగ్య పర్యవేక్షకులతో సమీక్ష సమావేశంను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూఎన్సీడీ ఆన్లైన్ హెచ్ఐ ఎం ఎస్ ఆన్లైన్ తదితర అన్ని ఆన్లైన్ ప్రోగ్రామ్‌లను క్రమం తప్పకుండా నమోదు చేయాలని ఆదేశించారు.జిల్లాలో జరుగుతున్న కాన్పులు, క్షయవ్యాధి నియంత్రణ, కుష్ఠ వ్యాధి కార్యక్రమాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీఎచ్సీ వారీగా సమీక్షించారు.ప్రతి పిఎచ్సీ స్థాయిలో సమీక్ష సమావేశాలను నెలలో రెండు సార్లు నిర్వహించాలని సూచించారు.ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మధ్యాహ్నం 2 గంటల తర్వాత సమీక్ష సమావేశం నిర్వహించాలని, ఉదయం ఓపి సేవలను పూర్తిగా నిర్వహించాల్సిందిగా తెలియజేశారు.ప్రతి నెల మూడవ వారంలో శ్రమదానం ద్వారా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. పనికిరాని వస్తువులను ముగ్గురు సభ్యుల కమిటీ ద్వారా పరిశీలించి తొలగించాలని సూచించారు.స్కూళ్లు కాలేజీలలో వైద్య శిబిరాలు నిర్వహించి, వాటికి సంబంధించిన రిపోర్టులను సమయానికి పంపించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం హెచ్ ఓ డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ మాత-శిశు సురక్ష కార్యక్రమాలు,కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు పై సమీక్షించారు.ఐడీఎస్పీ ప్రోగ్రామ్ ఆఫీసర్ పుల్లారెడ్డి మాట్లాడుతూ,అన్ని వివరాలను సకాలంలో నమోదు చేయాలని, క్షయవ్యాధిగ్రస్తులను గుర్తించి తగిన చికిత్స అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్, డిప్యూటీ డీఎం హెచ్ ఓ డాక్టర్ జయలక్ష్మి, ఐడీఎస్పీ ప్రోగ్రామ్ ఆఫీసర్ పుల్లారెడ్డి, ఇమ్యూనైజేషన్ అధికారి నాగభూషణం పాల్గొన్నారు.




## పోలింగ్ ప్రక్రియలో ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

**-రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని...**

**మంచిర్యాల, డిసెంబర్ 04 (మన వార్త ప్రతినిధి):**రాష్ట్రంలోని సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు 3 విడతలుగా జరగనున్న పోలింగ్ ప్రక్రియలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. గురువారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల కమిషన్ సభ్యులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులతో పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 నేపథ్యంలో పోలింగ్ ప్రక్రియ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని సమర్థవంతంగా అమలు చేయాలని, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల చివరి విడత నామినేషన్ల ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. 3వ విడతలో నిర్వహించే ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిబంధన 15 ప్రకారం ఎన్నికల ప్రకటన, ఫారాలు జారీ చేయాలని, ఉప సర్పంచ్ ఎన్నిక పరోక్షంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ, ఫారం 14, 20 వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియలో నెలకొన్న సమస్యలు, అందిన ఫిర్యాదుల పరిష్కారంపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. నివేదికలు, టి - పోల్ ఎంట్రీలు, రికార్డులు, మిస్ మ్యాచ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో 306 గ్రామపంచాయతీలు, 2 వేల 680 వార్డు సభ్యుల స్థానాలకు 3 విడతలలో ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని, అధికారులకు, సిబ్బందికి తగు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 6 మంది సర్పంచ్ లు, 268 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని, టి - పోల్ ఎంట్రీ, లు పూర్తిగా మ్యాచ్ అయ్యాయని తెలిపారు. 72 వెబ్ కాస్టింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి, 26 సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరిగిందని, పోస్టల్ బ్యాలెట్ సంబంధిత హ్యాండ్లింగ్ పంచాయతీ కార్యదర్శి పరిధిలో ఉంటుందని తెలిపారు. బ్యాలెట్ పాకింగ్ ప్యాకింగ్, నిర్వహణ బాధ్యతలు మండల పరిషత్ అభివృద్ధి అధికారికి కేటాయించడం జరిగిందని తెలిపారు. అధికారుల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, స్టేజ్ 2 ఆర్ఓల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. సర్పంచ్ స్థానాల ఎన్నిక మొదటి విడతలో 6 స్థానాలు ఏకగ్రీవం కాగా, 3 స్థానాలలో నామినేషన్లు రాలేదని, 81 స్థానాలలో పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎన్నికల అధికారి, పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి గణపతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 4( మన వార్తా ప్రతినిధి,)** కొత్తగూడెం మండలం అని శెట్టిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం ఆకస్మికంగా సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. నామ పత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని




కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చెయ్యాలని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

**-జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 4( మన వార్తా ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ లో డిసెంబర్ 21 వ తారీకున జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ



చేసుకోవచ్చని అన్నారు. కక్షిదారులు తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవడం వలన సమయం, డబ్బు అదా అవుతుందని అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం కొరకై ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున అత్యధిక కేసులను పరిష్కరించడం కొరకు పోలీసు అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. 1.యాక్సిడెంట్ కేసులు 2.సివిల్ కేసులు 3.చీటింగ్ కేసులు 4.చిట్ ఫన్డ్ కేసులు 5.భూతగాదాలు కు సంబంధించిన కేసులు 6.వివాహ బంధానికి సంబంధించిన కేసులు 7.చిన్నచిన్న దొంగతనం కేసులు 8.ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 9. కుటుంబ తగాదాలు 10. బ్యాంకు లావాదేవీల కేసులు11. టెలిఫోన్ బకాయిల కేసులు 12. కొట్టుకున్న కేసులు 13. సైబర్ క్రైమ్ కేసులు 14. చెక్ బౌన్స్ కేసులు ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు...

**-పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై సిరిసిల్ల అశోక్ సూచన...**

**ఇల్లంతకుంట,డిసెంబర్ 04 (మన వార్తా ప్రతినిధి)**ఇల్లంతకుంట మండలంలోని స్థానిక పంచాయతీ ఎన్నికల సమయంలో శాంతి భద్రతలు కాపాడే విధంగా,పండుగ వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలోని ప్రజలు,యువకులు సోషల్ మీడియా,వాట్సాప్ గ్రూప్‌లలో విద్వేషపూరిత వ్యాఖ్యలు,రెచ్చగొట్టే




పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాపై స్పెషల్ ఫోకస్ పెట్టడం జరిగిందన్నారు.ప్రజలు నిబంధనలు పాటిస్తూ,శాంతియుతంగా ఉండాలని,ఎలాంటి గొడవలు,తగాదాలకు దూరంగా ఉండాలని సూచించారు.పంచాయతీ ఎన్నికల సందర్భంలో కేసులు నమోదు అయితే భవిష్యత్తుపై ప్రభావం ఉండవచ్చని,ముఖ్యంగా యువత ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులయ్యే పరిస్థితులు రావచ్చని హెచ్చరించారు.మండలంలోని ప్రతి గ్రామంలో రాత్రి పహారా,ప్రత్యేక బందోబస్తు విధులు కొనసాగుతున్నాయి.ఎన్నికల సమయంలో ఎవరు చెలరేగాలా,ఉద్రిక్తతలు సృష్టించేలా ప్రవర్తించినా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఓటు మన అందరి హక్కు.ఈ హక్కును సద్వినియోగం చేసుకుని మంచి నాయకుడిని ఎన్నుకోండి.కానీ గొడవలకు,కలహాలకు కారణమయ్యే చర్యలకు ఎట్టి పరిస్థితుల్లోనూ దూరంగా ఉండాలని ఎస్సై సిరిసిల్ల అశోక్ స్పష్టంగా హెచ్చరించారు.

## ఇల్లంతకుంటలో రవాణా శాఖ తనిఖీలు...




**-వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలను పాటించమని సూచన...**

**ఇల్లంతకుంట,డిసెంబర్ 04 (మన వార్తా ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాలలో గురువారం రవాణా శాఖ అధికారులు వాహన తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో లారీ,ట్రాక్టర్ ల వాహనాలకు సరైన ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో వాటిని సీజ్ చేసి,స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎం.వి.ఐ. వంశీధర్ తెలిపారు.వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని,చట్టపరమైన పత్రాలు లేకుండా రోడ్లపై ప్రయాణించరాదని ఆయన సూచించారు.ప్రజల భద్రత దృష్ట్యా తనిఖీలు మరింత కఠినంగా కొనసాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిసి ప్రశాంత్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన కాంట్రాక్ట్ కార్మికునికి ఆర్థిక సహాయం అందజేసిన సింగరేణి సివిల్ అధికారులు, ఏఐటీయూసీ యూనియన్ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 4( మన వార్తా ప్రతినిధి)** సింగరేణి ఇల్లందు బంగ్లోస్ వద్ద డ్యూటీ కి వెళ్తున్న సమయంలో ఇటీవల కారు ప్రమాదానికి గురై తీవ్ర అస్వస్థత తో ఆస్పటల్ పాలైన పి లక్ష్మీనారాయణ అనే కాంట్రాక్ట్ కార్మికునికి గురువారం నాడు సింగరేణి కార్పోరేట్ సివిల్ అధికారులు,ఏఐటియుసి నాయకులు తోటి కార్మికులు కలసి విరాళాలు సేకరించి బాధితుని కుటుంబాన్నీ పరామర్శించి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడిగిన వెంటనే విరాళాలు ఇచ్చి ఆర్థిక సహాయం అందజేసిన సింగరేణి అధికారులుకు,కాంట్రాక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఏఈ కరుణాకర్ రెడ్డి ఏఐటియుసి,బంగ్లోస్ సివిల్ సూపర్వైజర్ ప్రసాద్ ఏఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కృష్ణా ఫర్ మరియు ఎస్ శివ, జి రంజిత్, వెంకటేశ్వర్లు, రాము ,రాజు,కృష్ణమూర్తి ,సుశీల, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో పొంగుతున్న డ్రైనేజీ - పట్టించుకోని అధికారులు



**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, డిసెంబర్ 4, మనవార్త.**పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ లో 13వ డివిజన్ పివిన్టి కాలనీ లక్ష్మీ వైన్స్ ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిలో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ పట్టించుకోని అధికారులు. మౌలిక వసతుల అసౌకర్యాలను కళ్ళకు కట్టినట్టుగా చూపిస్తున్న కనీసం అటువైపు చూడని మున్సిపల్ అధికారులు. దారిని పోయే వారు, వాహనదారులు ముక్కు మీద వేలు వేసుకొని అయ్యో ఇదేంపాడు అని ముక్కు మూసుకుంటూ వెళుతున్న అధికారులు మాత్రం ఇటువైపు కన్నెత్తి చూడడం లేదు. మురుకునీరు పొంగిపొర్లుతున్న కారణంగా పిల్లలు వృద్దులు అనేకమంది రోగాల బారినపడి ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంది. ఇప్పటికైనా పీర్జాదిగూడ మున్సిపల్ అధికారులు వెంటనే దీనిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## హైకోర్టు న్యాయవాది నోముల ప్రసన్న కుమార్ హిందువుల కోసం న్యాయపరంగా మద్దతు



**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, డిసెంబర్ 4, మనవార్త.**దేశం మొత్తం చూస్తుంటే స్కూల్స్‌లో, ఉద్యోగాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో హిందూ మత చిహ్నాలు ధరించే హక్కుపై దాడులు పెరుగుతున్నాయన్నారు హైకోర్టు న్యాయమూర్తి నోముల ప్రసన్నకుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువులు మాల వేసుకున్నారని స్కూల్‌కి రానివ్వరు, ఆఫీసుల్లో డ్యూటీకి అనుమతించకుండా ఆపుతారు. తిలకం పెట్టుకున్నా, మతాచారం పాటించినా ఎదురు తిరిగే పరిస్థితులు ఇలాంటి సంఘటనలు ప్రతిరోజూ సోషల్ మీడియా, పత్రికలలో కనిపిస్తున్నాయే గానీ, ప్రభుత్వం నుంచి స్పష్టమైన చర్య లేదన్నారు. దీనిని చూస్తుంటే ఒక్క ప్రశ్న హిందువుగా ఉండటం నేరమా..?భారత రాజ్యాంగం ఇచ్చిన స్పష్టమైన హక్కులు ఆర్టికల్ 14 సమానత్వ హక్కు, ఆర్టికల్ 19 అభివ్యక్తి స్వేచ్ఛ, ఆర్టికల్ 25 మత స్వేచ్ఛ ఈ హక్కులను మతం పేరిట అడ్డుకోవడం అనేది రాజ్యాంగాన్ని అవమానించే చర్య అని ప్రసన్న కుమార్ తెలియజేసారు. కొన్ని హిందూ సంస్థలు ముందుకు వచ్చి భక్తుల హక్కుల కోసం పోరాడుతున్నాయి. హిందూ మతాచారాలను అవమానించే వారికి హిందువులపై వివక్ష చూపే సంస్థలకు చట్టాన్ని అతిక్రమించే అధికారులకు న్యాయపరంగా కఠిన చర్యలు తప్పవు అని ప్రసన్న కుమార్ అన్నారు.ఇది ప్రభుత్వానికి స్పష్టమైన హెచ్చరిక. హిందువుల హక్కులు రక్షించండి. ఎవరైనా మతం పేరుతో స్కూల్/ఉద్యోగం నిరాకరించబడితే బెదిరింపులు, అవమానాలు ఎదురైతే హక్కులు కాలరాయబడ్డాయని అనిపిస్తే తక్షణమే న్యాయపరంగా నేను మీ ముందుండి పోరాడుతానన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారిపై కఠిన చర్యలు తప్పవు...



**కరీంనగర్, డిసెంబర్04( మన వార్త ప్రతినిధి):**కరీంనగం జిల్లాలో మూడు దశల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీసు కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా, మూడవ విడత నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద మరియు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను సీపీ గురువారం పర్యవేక్షించారు. అలాగే ఎన్నికలు సజావుగా సాగేందుకు వీలుగా, సీపీ పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. వీణవంక మండలంలోని చల్లూరు, మామిడాలపల్లి,వల్భాపూర్,జమ్మికుంట పరిధిలోని జగ్గయ్యపల్లి, ఇల్లందుకుంట మండలంలోని నాగంపేట, టేకుర్తిబీ హుజురాబాద్ మండలంలోని పెద్దపాపయ్యపల్లి, చిన్నపాపయ్యపల్లి వంటి పలు గ్రామాల పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పోలింగ్ రోజు ఈ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలను మోహరించి, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు.అనంతరం సిపి మాట్లాడుతూ మూడవ విడత ఎన్నికలు జరగనున్న వీణవంక, జమ్మికుంట, హుజురాబాద్, ఇల్లందుకుంట, సైదాపూర్ మండలాల్లో బుధవారం నుండి ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ గౌష్ ఆలం తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారిపై కఠిన చర్యలు:ఎన్నికల నేపథ్యంలో పలువురు రౌడీ షీటర్ల ఇళ్లకు వెళ్లి సీపీ గౌష్ ఆలం హెచ్చరించారు.ఎన్నికల్లో ఎటువంటి శాంతిభద్రతలకు విఘాతం కలిగించకూడదని, సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని



హెచ్చరించారు.ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినందున, గతంలో నేర చరిత్ర ఉన్న ఎన్నికల నేరస్థులను బైండోవర్ చేస్తున్నట్లు సీపీ తెలిపారు.పోలింగ్ కేంద్రాల పరిసరాలు కవర్ అయ్యేలా సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని అధికారులకు సీపీ సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తూ, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిపి తోపాటు హుజురాబాద్ ఏసీపీ మాధవి, సీఐలు లక్ష్మీనారాయణ, కరుణాకర్, రామకృష్ణ, ఎస్సైలు ఆవుల తిరుపతి, క్రాంతికుమార్,సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న ఆఫీస్ ముందు పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న యువకుడు



**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, డిసెంబర్ 4, మనవార్త.** తీన్మార్ మల్లన్న ఆఫీస్ ముందు పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న సాయి అనే యువకుడు. స్థానికుల వివరాల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు అన్ని ప్రధాన పార్టీలు అన్యాయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బీసి లకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా మోసం చేస్తుందని దీనిపై పోరాటం చేయాలని తీన్మార్ మల్లన్న నీ కలిసేందుకు వచ్చానని సాయి స్టాఫ్ తో చెప్పారు. మల్లన్న ఆఫీసులో లేరని రేపు ఉదయం రావాలని చెప్పి పంపించారు. అక్కడి నుండి కిందకి వచ్చిన ఆయన %లు% న్యూస్ కార్యాలయం ముందు పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నారు. గమనించిన స్థానికులు ఫైర్ ఇంజన్ కు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మంటలను ఆర్పి ఆ యువకున్ని స్థానిక ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఆయన ఆరోగ్యం విషమంగా ఉందని తెలుస్తుంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వెంటనే గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సాయిని పరామర్శించనున్నారు.తీన్మార్ మల్లన్న ఆఫీస్ ముందు పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న యువకుడు.

## మాజి ముఖ్యమంత్రి వర్ధంతి వేడుకలు..

**జమ్మికుంట, డిసెంబర్ 04( మన వార్త ప్రతినిధి):**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి ముఖ్య సలహాదారుడుగా పోషించిన వ్యక్తి కోనిజేటి రోశయ్య అని మున్సిపల్




కమిషనర్ మహమ్మద్ అయాజ్ గుర్తు చేశారు. గురువారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో దివంగత నేత రోషయ్య వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను పెట్టిన మహనీయుడు రోశయ్య అన్నారు. గతంలో మున్సిపల్ ఉద్యోగులకు కార్మికులకు జీతభత్యాలు సాధన నిధులనుండి ఇచ్చేవారని, 4-5 నెలలకు ఒకసారి వేతనాలు అందేవని, మున్సిపల్ కార్మికులు ఉద్యోగులు రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్నారని గ్రహించి ఈ విషయంపై కులంకుశంగా చర్చించి అప్పటి ఆర్థిక మంత్రి రోషయ్య సలహాలతో ఒకటో తేదీని మున్సిపల్ ఉద్యోగులకు మున్సిపల్ కార్మికులకు అందరికీ జీతాలు అందించే విధంగా కృషి చేసిన మహానీయులు రోశయ్య అని అన్నారు. అందరికీ ఒకటో తేదీ 010 కింద జీతాలు అందించారని గుర్తు చేయించారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ఆర్థిక మంత్రి రోశయ్య కొంతకాలం ముఖ్యమంత్రి పదవి బాధ్యతలు చేపట్టారు. ఆయన చేసిన సేవలు మరవలేనివని ఆయన ఎందరికో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, టిపిఓ శ్రీధర్, అకౌంట్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, ఏఈ వికాస్, టిపిస్ రాజ్ కుమార్ , టిపిబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గా నాగిళ్ల పైడి స్వాతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు



**వీణవంక, డిసెంబర్ 04( మన వార్త ప్రతినిధి ):**వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచిగా యువ నాయకుడు నాగిళ్ల పైడి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. నామినేషన్ ప్రక్రియ భాగంగా గురువారం నాగిళ్ల పైడి సర్పంచ్ పదవికి బరిలో నిలిచేందుకు తన పత్రాలను అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు, ఎలాంటి సమస్య అయినా నా సమస్యగా ముందుకు వెళ్లి నెరవేరుస్తానని నేను హామీ ఇస్తున్నానని చెప్పారు.రాబోయే రోజుల్లో అభివృద్ధికి అంకితమవుతాయని తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి దిశగా మరింత ముందుకు తీసుకుపోవడమే తన ముఖ్య ద్వేయమన్నారు. ఈ కార్యక్రమంలో బలపరిచిన మునిగాల కొమురయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్వింటాల్ పత్తి గరిష్ఠ ధర రూ 7,250 పలికింది...



**జమ్మికుంట, డిసెంబర్ 04( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తికి గురువారం రూ 7,250 పలికింది. 58 వాహనాలలో 342 క్వింటాల విడి పత్తిని రైతులు అమ్మకానికి తీసుకువచ్చారు.మోడల్ ధర రూ 7000, కనిష్ట ధర రూ. 6600 పలికినట్లు ఇన్చార్జి కార్యదర్శి రాజా తెలిపారు.

## నిప్పులు చెరిగిన స్టార్క్ కానీ రూట్ రికార్డు




**బ్రిస్బేన్ -డిసెంబర్ 4**

యాషెస్ తొలి మ్యాచ్‌లో చిత్తుగా ఓడిన ఇంగ్లండ్, గబ్బా టెస్టులో కూడా ప్రారంభంలో తడబడినా జో రూట్ ధైర్యవంతమైన శతకంతో నిలబడింది. మిచెల్ స్టార్క్ ఆరంభం నుంచే నిప్పులు చెరిగి ఇంగ్లండ్ టాపార్డర్‌ను ఛిద్రము చేసినప్పటికీ, రూట్ (135 నాటౌట్) ఒంటిచేత్తో ఇన్నింగ్స్‌ను నిలబెట్టి జట్టు స్కోర్‌ను 300 దాటించాడు. చివరి వికెట్ భాగస్వామ్యంతో ఇంగ్లండ్ తొలి రోజునే ఆలౌట్ ప్రమాదం నుంచి బయటపడింది.టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ 5 పరుగులకే 2 వికెట్లు కోల్పోవడం పెద్ద షాక్‌గా మారింది. పెర్త్‌లో పదికి పది వికెట్లు తీసి స్టోక్స్ సేనను కుప్పకూల్చిన స్టార్క్, గబ్బాలో కూడా అదే గతి చూపించాడు. బెన్ డకెట్ (0), ఓలీ పోప్ (0)లను వరుసగా పెవిలియన్‌కు పంపి ఇంగ్లండ్‌ను గందరగోళంలో నెట్టాడు.ఈ సంక్షోభ సమయంలో క్రీజులోకి వచ్చిన రూట్, మరో ఓపెనర్ జాక్ క్రాలే (76)తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కగా నడిపించాడు. 181 బంతుల్లో శ్రమించి కంగారూ గడ్డపై తొలి శతకాన్ని నమోదు చేసిన రూట్, అదే సమయంలో తన టెస్ట్ కెరీర్‌లో 40వ సెంచరీని కూడా సాధించాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో అతని క్లాస్, పట్టుదల మళ్లీ రుజువైంది.264 పరుగుల వద్ద 9 వికెట్లు కోల్పోయి ఇంగ్లండ్ మళ్లీ పతనం అంచున నిలిచిన సమయంలో, రూట్‌కు జోఫ్రా ఆర్చర్ (32 నాటౌట్) రూపంలో బలమైన తోడు లభించింది. చివరి వికెట్‌కు ఇద్దరూ కలిసి 61 పరుగులు జోడించడం విశేషం. ఆర్చర్ బౌలర్లను జాగ్రత్తగా ఎదుర్కొంటూ, రూట్‌కు కావాల్సిన మద్దతు అందించాడు. ఫలితంగా తొలి రోజు స్టంప్స్ సమయానికి ఇంగ్లండ్ 325/9తో నిలబడి పరాజయ ముప్పును తప్పించుకుంది.ఇదిలా ఉండగా, స్టార్క్ 6 వికెట్లు (6/71) తీసి మరోసారి తనదైన ఆధిపత్యాన్ని చాటాడు. గబ్బాలో ఐదో వికెట్ తీసిన క్షణం నుంచే పాక్ దిగ్గజం వసీం అక్రమ్ రికార్డును అధిగమించి టెస్ట్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన లెఫ్ట్ ఆర్మ్ పేసర్‌గా అవతరించాడు.మొత్తంమీద రూట్ లాంటి పెద్ద ఇన్నింగ్స్ లేకపోయి ఉంటే ఇంగ్లండ్ పరిస్థితి మరింత దయనీయంగా మారేదని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. రెండో రోజు ఆటలో ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్ ఎక్కడ ముగుస్తుందో, ఆసీస్ ఎలా ప్రతిస్పందిస్తుందో అన్న దానిపై ఇప్పుడు ఆసక్తి కేంద్రీకృతమైంది.

## టెస్టుల్లో కొత్త చరిత్ర రాసిన 'మిచ్చెల్ స్టార్క్'



**బ్రిస్బేన్ -డిసెంబర్ 4**

యాషెస్ పింక్‌బాల్ టెస్టులో మిచెల్ స్టార్క్ విజృంభణ కొత్త చరిత్రకు నాంది పలికింది. గబ్బా వేదికగా ఇంగ్లండ్ బ్యాటర్లపై మంటలు రేపిన ఈ ఆస్ట్రేలియా పేస్ గన్, సుదీర్ఘ ఫార్మాట్‌లో ఎడమచేతి వేగగాళ్లలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా కొత్త రికార్డు నెలకొల్పాడు. ఇంగ్లండ్ మిడిలార్డర్‌ను వరుస వికెట్లతో ఛేదిస్తూ తొలి ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లు పడగొట్టిన స్టార్క్, ఐదో వికెట్ తీశాకే పాక్ దిగ్గజం వసీం అక్రమ్‌ను అధిగమించి అగ్రస్థానంలో నిలిచాడు. ప్రస్తుతం అతడి ఖాతాలో 415 వికెట్లు చేరడం ఈ ఘనతకు నిదర్శనం.ఒక ముఖ్యమైన అంశం ఏమిటంటే, 2011లో స్టార్క్ తన టెస్ట్ అరంగేట్రం చేసిన మైదానం ఇదే గబ్బా కావడం. అదే చోట సంవత్సరాల తర్వాత చరిత్ర సృష్టించడం అతడి కెరీర్‌కు మరింత ప్రత్యేకతను జతచేసింది. యాషెస్‌లో ఇంగ్లండ్ బ్యాటింగ్‌ను వరుసగా ఛిద్రము చేస్తూ వస్తున్న స్టార్క్, వేగం మరియు స్వింగ్ కలయికతో ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్‌ను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. పింక్‌బాల్‌తో అతడి ప్రభావం మరింత పెరిగి కనిపించడం ఆసీస్‌కి భారీ బలాన్ని ఇస్తోంది.ఈ రికార్డు కేవలం అక్రమ్‌ను దాటిన ఘనత మాత్రమే కాదు, ప్రపంచ క్రికెట్‌లో ఎడమచేతి పేసర్ల ప్రభావాన్ని కొత్త ఎత్తులకు తీసుకెళ్లిన ఫీట్‌గా నిలిచింది. స్టార్క్ తన కెరీర్‌లో ఇప్పటికే వన్డేల్లో కూడా మైలురాళ్లను చేరుకున్నాడు. గత సంవత్సరం పాకిస్థాన్‌పై జరిగిన మ్యాచ్‌లో కేవలం 54 ఇన్నింగ్స్‌ల్లోనే వన్డేల్లో 100 వికెట్ల క్లబ్‌లోకి ప్రవేశించి బ్రెట్ లీ రికార్డును అధిగమించాడు.తాజా టెస్ట్ రికార్డుతో స్టార్క్ ఇప్పుడు లెఫ్ట్ ఆర్మ్ పేసింగ్ చరిత్రలో అగ్రస్థానం దక్కించుకున్నాడు. యాషెస్ సిరీస్ కొనసాగుతున్న నేపథ్యంలో అతడి వికెట్ల వేట ఇక్కడితో ఆగేలా కనిపించడంలేదు. అతడి వేగం, బౌన్స్, రివర్స్ స్వింగ్ కలిపి ఇంగ్లండ్ బ్యాటర్లను ఇంకా ఎంతగా ఇబ్బంది పెడతాయో క్రికెట్ ప్రపంచం ఆసక్తిగా గమనిస్తోంది.


## డెవాల్డ్ బ్రెవిస్ బ్యాటింగ్‌పై అశ్విన్ ప్రశంసల వరద



**రాయ్‌పూర్ -డిసెంబర్ 4**

భారత్ సౌతాఫ్రికా రెండో వన్డేలో యువ బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్ చూపించిన అద్భుత బ్యాటింగ్ టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌ను బాగా ఆకట్టుకుంది. విరాట్ కోహ్లీ, రుతురాజ్ గైక్వాడ్ శతకాలతో చెలరేగినప్పటికీ, బ్రెవిస్ ఆడిన ఇన్నింగ్సే అసలైన బాక్సాఫీస్ హిట్‌గా అనిపించిందని అశ్విన్ ప్రశంసల వర్షం కురిపించాడు. అతని ఇన్నింగ్స్ చూసిన అనుభవం అద్భుతమైన సినిమాను చూసినట్లుగా అనిపించిందని ఎక్స్‌లో పేర్కొన్నాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 5 వికెట్లకు 358 పరుగుల భారీ స్కోర్ చేసింది. కోహ్లీ అద్భుత సెంచరీతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తే, రుతురాజ్ గైక్వాడ్ మరో శతకంతో రన్‌ల పర్వం కొనసాగించాడు. కెప్టెన్ కేఎల్ రాహుల్ కూడా ఆకట్టుకునే ఇన్నింగ్స్ ఆడి భారత స్కోర్‌ను మరింత బలపరిచాడు. బౌలింగ్ వైపున సౌతాఫ్రికా బౌలర్లకు భారత బ్యాటర్లు ఏమాత్రం వీలు ఇవ్వకుండా చెలరేగిపోయారు.అయితే భారీ లక్ష్యాన్ని ఛేజ్ చేయడంలో సౌతాఫ్రికా బ్యాటర్లు చూపిన ధైర్యసాహసాలు మ్యాచ్‌ను పూర్తిగా తమవైపు తిప్పేశాయి. ఓపెనర్ ఎయిడెన్ మార్క్‌రమ్ ఇన్నింగ్స్‌కు బలమైన పునాది వేస్తే, మధ్యలో మాథ్యూ బ్రిట్జ్‌కే స్థిరంగా నిలిచి అవకాశాలను సద్వినియోగం చేసుకున్నాడు. కానీ అసలైన సంచలనం డెవాల్డ్ బ్రెవిస్ నుంచే వచ్చింది. కేవలం 34 బంతుల్లో ఐదు భారీ సిక్స్‌లతో కూడిన హాఫ్ సెంచరీ నమోదు చేసి భారత బౌలర్లను కంగుతిన్నాడు. అతని స్కూప్‌లు, ఫ్లిక్స్, పవర్ హిట్స్ ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి.బ్రెవిస్ ఆడిన ప్రతి షాట్‌లో ఉన్న ధైర్యం, పూర్తి నమ్మకం అశ్విన్‌ను ఎక్కువగా ఆకట్టుకుంది. అందుకే అతని ఇన్నింగ్స్‌ను 'బ్రేవ్ బాల్ ఈజ్ బాక్సాఫీస్' అంటూ కొనియాడాడు. ముఖ్యంగా మ్యాచ్ కీలక దశలో అతను చెలరేగిన తీరు సౌతాఫ్రికా విజయానికి నాంది పలికింది. భారత బౌలర్లు ఎంత ప్రయత్నించినా బ్రెవిస్ రిథమ్‌ను దెబ్బతీయలేకపోయారు. అర్ష్‌దీప్, ప్రసిధ్ చెరో రెండు వికెట్లు తీసినప్పటికీ ఆ ఒత్తిడిని నిలబెట్టలేకపోయారు.తరువాతి తరం అత్యంత ప్రమాదకర యువ బ్యాటర్లలో బ్రెవిస్ ఎందుకు ఒకడో ఈ మ్యాచ్ మరోసారి నిరూపించింది. అశ్విన్ ప్రశంసలు అతడి ప్రతిభను మరింత వెలుగులోకి తీసుకొచ్చాయి. 5 సిక్స్‌లతో మ్యాచ్‌ను తారుమారు చేసిన అతని ఇన్నింగ్స్ ఇప్పుడు క్రికెట్ వర్గాలలో చర్చనీయాంశమైంది.

# ఓటీటీలోకి వచ్చేసిన 'మిషన్ ఇంపాజిబుల్' తుదిభాగం




**– ప్రైమ్‌లో ఉచిత స్ట్రీమింగ్..**

**లాస్ ఏంజెలిస్, డిసెంబరు 4:** హాలీవుడ్ యాక్షన్ ప్రపంచంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన టామ్ క్రూజ్ నటించిన మిషన్ ఇంపాజిబుల్: ది ఫైనల్ రెకనింగ్ ఇప్పుడు ఓటీటీలో ఉచితంగా అందుబాటులోకి వచ్చింది. ఇప్పటిదాకా అద్దె విధానంలో మాత్రమే అందుబాటులో ఉన్న ఈ చిత్రం, తాజాగా అమెజాన్ ప్రైమ్ వీడియోలో సబ్‌స్క్రైబర్లందరికీ ఉచితంగా స్ట్రీమింగ్ అవుతోంది. భారీ అభిమాన వర్గం కలిగిన 'మిషన్ ఇంపాజిబుల్' శ్రేణిలో ఎనిమిదో చిత్రంగా వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విశేష విజయాన్ని సాధించింది. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు థియేటర్లలో హౌస్‌ఫుల్ షోలతో ఆదరించిన ఈ చిత్రం, ఇప్పుడు ఓటీటీ విడుదలతో మరింత హీట్‌ను సొంతం చేసుకుంది. క్రిస్టోఫర్ మెక్‌క్వారీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా, ఈ ఐకానిక్ ఫ్రాంచైజీకి చివరి అధ్యాయంగా నిలిచింది. తన యాక్షన్ స్టైల్‌తో ప్రపంచాన్ని అలరించిన టామ్ క్రూజ్ ఈ చిత్రంలో కూడా అబ్బురపరిచే విన్యాసాలతో అభిమానులను మంత్రముగ్ధులను చేశాడు. థియేటర్లలో చూసిన వారు, మళ్లీ చూసి ఆనందించేవారు, ఇంకా చూడలేకపోయిన అభిమానులకు ఇప్పుడు ఇల్లు దగ్గరే ఉచిత స్ట్రీమింగ్ అవకాశం లభించింది.

# మెగాస్టార్ 'మన శంకరవర ప్రసాద్' నుంచి రెండో పాట ప్రకటన




**హైదరాబాద్, డిసెంబరు 4** మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో రూపొందుతున్న భారీ వినోద చిత్రం మన శంకరవర ప్రసాద్ నుంచి మరో సంగీత అప్‌డేట్ వచ్చేసింది. ఇప్పటికే విడుదలైన 'మీసాల పిల్ల' పాట అభిమానుల్ని ఉర్రూతలూగిస్తుండగా, ఇప్పుడు రెండో పాట విడుదల తేదీని చిత్ర బృందం ప్రకటించింది. 'శశిరేఖ' అనే పేరుతో రాబోయే ఈ పాటను డిసెంబరు 8న విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ పాటకు సంబంధించిన చిన్న చూపు డిసెంబరు 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. తొలి పాట విజయంతో ఇప్పటికే సంగీతంపై భారీ అంచనాలు పెరిగాయి. తాజా అప్‌డేట్‌తో ఈ చిత్రం చుట్టూ మళ్లీ ఆసక్తి పెరిగింది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో చిరంజీవితో పాటు వెంకటేశ్, నయనతార, కేథరిన్ థ్రెసా తదితర ప్రముఖులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సాహు గారపాటి, సుష్మిత కొణిదెల, వి. హరికృష్ణ సమర్పణలో షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై ఈ చిత్రం నిర్మితమవుతోంది. విడుదలైన ప్రతి అప్‌డేట్‌కు అభిమానుల నుంచి భారీ స్పందన రావడం ఈ సినిమా కోసం ఎంత ఆసక్తి నెలకొన్నదో మరోసారి స్పష్టం చేస్తోంది.

# రూ.400 కోట్ల భారీ సినిమా బోల్తా

**– ఆర్థికంగా పెద్ద నష్టం రకుల్ ప్రీత్ సింగ్**

**ముంబై, డిసెంబరు 4:** బాలీవుడ్ అగ్ర నటులు అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన భారీ యాక్షన్ చిత్రం బడే మియా చిన్న మియా బాక్సాఫీస్ వద్ద ఘోర పరాజయం పాలై పరిశ్రమలో పెద్ద చర్చనీయాంశమైంది. సుమారు రూ. 400 కోట్ల భారీ బడ్జెట్‌తో పూజా ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఈ చిత్రం కేవలం రూ. 60 కోట్ల వరకే వసూళ్లు సాధించింది. ఫలితంగా




నిర్మాతలకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లిందని రకుల్ ప్రీత్ సింగ్ వెల్లడించారు. రకుల్ భర్త జాకీ భగ్నానీ ఈ సంస్థను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. తాజా ఇంటర్వ్యూలో రకుల్ మాట్లాడుతూ, "మా బ్యానర్ నుంచి వచ్చిన కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడలేదు. దీంతో మా కుటుంబానికి నిజంగానే ఆర్థిక ఇబ్బందులు వచ్చాయి. కానీ ఇది ప్రతి నిర్మాణ సంస్థ ఎదుర్కొనే దశ. అమితాబ్ బచ్చన్ గారిలాంటి వారు కూడా అప్పట్లో ఇలాంటి పరిస్థితులను చూశారు. ఇలాంటివి నిలకడగా ఉండవు. మేము తప్పకుండా మళ్లీ ముందుకు వస్తాం" అని చెప్పింది. ఇక పూజా ఎంటర్‌టైన్‌మెంట్స్ మూతపడిందన్న రూమర్లను రకుల్ ఖండించింది. "కంపెనీ మూతపడినట్టు వస్తున్న వార్తలు పూర్తిగా అసత్యం. మేము పనిని కొనసాగిస్తున్నాం. మీడియా పరిస్థితిని అతిగా చూపిస్తోంది అంతే" అని స్పష్టం చేసింది. అంతకుముందు జాకీ భగ్నానీ కూడా భారీ పెట్టుబడి కోసం కుటుంబ ఆస్తులు తాకట్టు పెట్టాల్సి వచ్చిందని చెప్పడం గమనార్హం. భారీ నిరీక్షణలతో వచ్చిన సినిమా ఇలా బోల్తా పడడంతో, నిర్మాతల కుటుంబంపై పెద్ద భారం పడిందన వర్గాలు చెబుతున్నాయి.

# పెళ్లి రూమర్లపై స్పందించిన రష్మిక..



**హైదరాబాద్, డిసెంబరు 4** : టాలీవుడ్‌లో గత కొన్ని రోజులుగా విజయ్ దేవరకొండ రష్మిక మందన్న పెళ్లి వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి. వచ్చే ఫిబ్రవరిలో రాజస్థాన్‌లోని ఉదయపూర్ ప్యాలెస్‌లో వివాహం జరిగే అవకాశముందన్న ప్రచారం తీవ్రంగా నడుస్తోంది. రష్మిక అక్కడి ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిందన్న వార్తలు బయటకు రావడంతో ఈ రూమర్లు మరింత బలం దొరికాయి. అయితే ఇప్పటి వరకు ఈ వార్తలపై ఇద్దరి తరపునా ఎలాంటి అధికారిక సమాచారం రాలేదు. ఇలాంటి పరిస్థితిలో హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో రష్మిక ఈ వివాహ రూమర్లపై మొదటిసారి స్పందించింది. రూమర్లను పూర్తిగా ఖండించలేనని, అలాగే ధ్రువీకరించలేనని చెప్పిన ఆవె "నా పెళ్లి గురించి ఎప్పుడు మాట్లాడాలో, ఏ వివరాలు ఎప్పుడు బయటపెట్టాలో నాకు మాత్రమే తెలుసు. సరైన సమయం వచ్చినప్పుడు అందరికీ చెబుతాను" అని వ్యాఖ్యానించింది. ష్మిక చేసిన ఈ కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. విజయ్ రష్మిక జంట ఇప్పటి వరకు ఎలాంటి ఎంగేజ్‌మెంట్ ఫోటోలు గానీ, ప్రకటనలు గానీ పెట్టకపోవడంతో, ఇద్దరూ ప్రత్యేకంగా ఏదో ప్లాన్ చేస్తున్నారన్న చర్చ మొదలైంది. గీత గోవిందం, డియర్ కామ్రేడ్‌తో సూపర్ హిట్ జోడిగా నిలిచిన వీరిద్దరూ త్వరలో రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో మరో చిత్రంలో కలిసి నటించనున్నారనేది తాజా టాక్. ఇక రష్మిక కెరీర్ ప్రస్తుతం టాప్ గేర్‌లో సాగుతోంది. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో వరుస విజయాలను అందుకుంటూ నేషనల్ క్రష్ నుంచి వరల్డ్ క్రష్‌గా ఎదుగుతోందని అభిమానులు చెబుతున్నారు. అయితే పెళ్లి తర్వాత ఆమె సినిమా ప్రయాణం ఎలా ఉండబోతుందో ఇప్పటికీ సస్పెన్స్‌గా ఉంది.

# జపాన్ మార్కెట్‌ను షేక్ చేయడానికి పుష్పరాజ్ సిద్ధం విడుదల తేదీ ఖరారు




**హైదరాబాద్, డిసెంబరు 4** : భారత బాక్సాఫీస్‌ను శాసించిన పుష్ప: ది రైజ్ తర్వాత వచ్చిన పుష్ప: ది రూల్ దేశవ్యాప్తంగా, విదేశాల్లో అఖండ విజయాన్ని అందుకుంది. అల్లు అర్జున్ సుకుమార్ కాంబినేషన్ రూపొందించిన ఈ భారీ చిత్రం ఇప్పుడు మరో అంతర్జాతీయ మార్కెట్‌పై గురి పెట్టింది. ప్రత్యేకంగా జపాన్‌లో భారీ స్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం దాదాపు ఐదు వందల కోట్ల భారీ వ్యయంతో రూపొందించబడింది. విడుదలకు ముందే ఆరు వందల యాభై కోట్లకు పైగా ప్రదర్శన హక్కుల వ్యాపారాన్ని సాధించడం దీని మీదున్న ప్రపంచవ్యాప్త క్రేజ్‌ను చాటుతోంది. నెట్‌ఫ్లిక్స్ ఈ చిత్ర డిజిటల్ హక్కులను రెండువందల డెబ్బై ఐదు కోట్ల రూపాయలకు తీసుకోవడం కూడా పరిశ్రమలో పెద్ద చర్చగా మారింది. రెండు వందల నిమిషాల నిడివితో ధ్రువీకరణ పొందిన ఈ చిత్రం అన్ని ప్రధాన భారత భాషల్లో విడుదలై మొదటి క్షణం నుంచి అభిమానం, వసూళ్లతో దూసుకెళ్లింది. నైజాం నుంచి ఆంధ్రా వరకు, ఉత్తరం నుంచి దక్షిణం వరకుప్రతి ప్రాంతంలో భారీ వసూళ్లు అందుకుంది. ప్రపంచవ్యాప్తంగా మొత్తం వసూళ్లు వెయ్యి ఏడువందల డెబ్బై ఐదు కోట్ల రూపాయలను దాటాయి. ఈ భారీ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని, ఇప్పుడు చిత్ర బృందం జపాన్ ప్రేక్షకులను ఆకర్షించడానికి సిద్ధమైంది. గీక్ పిక్చర్స్, షోచికు పంపిణీ సంస్థలతో మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ కలిసి ప్రత్యేక ఒప్పందాలు కుదుర్చాయి. ఈ చిత్రం జపనీస్ భాషలో 'పుష్ప కుర్నిన్' అనే పేరుతో విడుదల కానుంది. జనవరి పదహారు, రెండు వేల ఇరవై ఐదు తేదీన చిత్రం జపాన్‌లో భారీగా విడుదల అవుతుంది. అక్కడ ఇప్పటికే రికార్డు స్థాయిలో ప్రదర్శన కేంద్రాలు బుక్ చేసినట్లు చిత్ర యూనిట్ తెలిపింది. అల్లు అర్జున్ ప్రత్యేకంగా జపాన్ ప్రేక్షకులకు జపనీస్‌లో పంపిన నమస్కారం సందేశం సామాజిక మాధ్యమాల్లో ఆదరణ పొందుతోంది. జపాన్‌లో ఇప్పటికే టీజర్, చిత్ర పోస్టర్లు, స్టిల్స్ వైరల్ అవుతున్నాయి. ఆ దేశంలో పాజిటివ్ స్పందన లభిస్తే, ఈ చిత్ర విజయం అంతర్జాతీయ మార్కెట్లో కొత్త రికార్డులు సృష్టించవచ్చని పరిశ్రమ నిపుణులు అంచనా వేస్తున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com